RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 364 మంగళవారం 05 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే

# ప్రత్యక్ష బాధ్యుడు

- తేల్చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్
- కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్
- మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత
- ఎల్ & టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు
- నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం



తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణ మొదలుకొని ధరల సర్దుబాట్లు, కాంట్రాక్టు సవరణలు, ఆర్థిక హామీల వరకు అన్నింటిలోనూ కేసీఆర్ పాత్ర ఉందని కమిషన్ నిర్ధారించింది. ఈ మేరకు అధికారులు అధ్యయనం చేసి సిద్ధం చేసిన నివేదిక సారాంశంలో - మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లు.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కీలక ప్రకటన!



10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న రామచందర్ రావు

బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదన్న రామచందర్ రావు

బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు

రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు

## 'వనస్థలిపురం-పెద్ద అంబర్‌పేట డబుల్ డెక్కర్ రోడ్డు రామోజీ ఫిల్మ్‌సిటీ వరకు మెట్రో రైలు'


- చింతలకుంట నుంచి పెద్దఅంబర్‌పేట రేడియోస్టేషన్ వరకు డబుల్‌డెక్కర్ రోడ్డు
- వెల్లడించిన రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఎల్బీనగర్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రూ.650 కోట్లతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టామని మంత్రి వివరించారు
- కింద వాహనాలు, పైన మెట్రో రైలు వెళ్లేలా రోడ్డు నిర్మించొచ్చని కోమటిరెడ్డి అన్నారు
- స్థానికుల భద్రత కోసం ఇదే ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు



భాగ్యనగర వాసులకు గుడ్‌న్యూస్. హైదరాబాద్‌లో ఎల్బీనగర్ చింతలకుంట నుంచి పెద్దఅంబర్‌పేట రేడియో స్టేషన్ వరకు డబుల్ డెక్కర్ రోడ్డును నిర్మిస్తామని ఆర్ అండ్ బీ (రోడ్ల భవనాల శాఖ) మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, స్థానిక నేతలు, ఆర్ అండ్ బీ ఈఈ ధర్మారెడ్డి తదితరులతో కలిసి ఆదివారం వనస్థలిపురం కూడలి వద్ద ఎక్స్‌ప్రెస్ వే పనులను ఆయన పరిశీలించారు. **రూ.650 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు :** ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. - మిగతా 2 లో

## రష్యా సమీపంలో అమెరికా అణు జలాంతర్గాముల మోహరింపు

- జాగ్రత్తగా వహించాలన్న రష్యా!
- డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కో పర్యటన నేపథ్యంలో పెస్కోవ్ అలా వ్యాఖ్యానించడం గమనార్హం
- రష్యా మాజీ అధ్యక్షుడైన మెద్వెదేవ్ డెడ్ హ్యాండ్ ఆయుధ వ్యవస్థను గుర్తుచేసుకోవాలని ట్రంప్‌కు నేరుగా హెచ్చరిక
- ఈ పరిణామంతో ఉలిక్కిపడిన అమెరికా రెండు అణు జలాంతర్గాములను రష్యాకు అత్యంత సమీపంలో మోహరింపు
- తమ అణు జలాంతర్గాములు తగినచోట మోహరించి సిద్ధంగా ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అణు జలాంతర్గాములను మోహరించాలని ఆదేశించినట్లు తెలిపిన తర్వాత అణు వాక్చాతుర్యంపై జాగ్రత్తగా వహించాలని రష్యా వ్యాఖ్యానించింది. "అణు వ్యాప్తి అంశంపై రష్యా చాలా శ్రద్ధ వహిస్తుంది. ప్రతి ఒక్కరూ అణు వాక్చాతుర్యంతో చాలా, చాలా జాగ్రత్తగా ఉండాలని మేం నమ్ముతున్నాం" అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు.అదే సమయంలో డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కో పర్యటన నేపథ్యంలో పెస్కోవ్ అలా వ్యాఖ్యానించడం గమనార్హం. "మిస్టర్ విట్‌కాఫ్‌ను మాస్కోలో చూడటం మాకు ఎల్లప్పుడూ సంతోషంగా ఉంది. అలాంటి సంప్రదింపులు ముఖ్యమైనవి, గణనీయమైనవిగా నమ్ముతున్నాం. సహాయకారిగా ఉన్నాయని మేం భావిస్తున్నాం" అని క్రెమ్లిన్ ప్రతినిధి విలేకరులతో - మిగతా 2 లో

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు



రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోంమంత్రి

జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం

ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి

బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి

జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది

## మరోసారి వార్తల్లోకి ఎయిరిండియా

- ఈసారి విమానంలో బొద్దింకలు
- శాన్‌ఫ్రాన్సిస్కో - ముంబై విమానంలో బొద్దింకలు
- వివరణ ఇచ్చిన ఎయిరిండియా విమానయాన సంస్థ
- సిబ్బంది వెంటనే స్పందించిందని ఎయిరిండియా ప్రతినిధి వెల్లడి




ఎయిరిండియా విమానం ఇటీవల తరుచూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, శాన్‌ఫ్రాన్సిస్కో - ముంబై విమానంలో ప్రయాణికులు బొద్దింకల కారణంగా ఇబ్బందికి గురయ్యారు. విమానంలో బొద్దింకలు రావడంతో విమానయాన సంస్థ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబై బయలుదేరిన విమానంలో - మిగతా 2 లో

## సెప్టెంబర్ నుంచి రూ.500 నోట్లను నిలిపేస్తున్నారా?

స్పందించిన కేంద్ర ప్రభుత్వం


సెప్టెంబర్ నుంచి ఏటీఎంల్లో రూ.500 నోట్లు నిలిపివేస్తున్నారని సోషల్ మీడియాలో వార్తలు

వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్)ల్లో వైరల్ అయిన ఈ వార్త పూర్తిగా ఫేక్ ఇది ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది

ప్రస్తుతం దేశంలో రూ.500 నోట్లు చెల్లుతాయి

అలాగే రూ.500 నోట్లు ఏటీఎంల్లో అందుబాటులో ఉంటాయి"

అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ టీం తెలిపింది




## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగం
- 2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం
- ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి
- ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం
- ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు కల్పనే ప్రభుత్వ ధ్యేయం
- ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి
- ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు



పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**

రానున్న ఆగస్టు 15వ తేదీ - మిగతా 2 లో

## ప్రభుత్వ హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా నందించాను

- మంత్రి నారా లోకేశ్
- ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్స్' బోర్డు ఏర్పాటు
- ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
- మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
- స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
- ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష




ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా 'నో అడ్మిషన్' అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం 'నో అడ్మిషన్' - మిగతా 2 లో

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ




ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం

ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు

రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికయినా జీరో టికెటింగ్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు

పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉటుందని మంత్రి స్పష్టం చేశారు

# సంపాదకీయం

## అనుసంధానభాషగా హిందీని కాదనలేం



భాషాప్రయుక్త రాష్ట్రాలు ఉనికిలోకి వచ్చిన తర్వాత, మన దేశంలో ఆయా భాషల చరిత్ర%-%వికాసం తదితర అంశాల పట్ల ఆసక్తి పెరిగింది. వివిధ భాషల పరస్పర అనువాదాలతో భారతీయ సాహిత్యం విస్తరించింది. కాలక్రమంలో పాలనా సౌలభ్యం దృష్ట్యా ఉత్తరాది, తదితర రాష్ట్రాల విభజన మరోమారు జరిగింది. అయినా ఉమ్మడిగా ఉండి విడిపోయిన రాష్ట్రాల భాష మాత్రం ఒకటిగానే ఉంది. ఇక కొన్ని రాష్ట్రాలలో అక్కడి భాషాభిమానం రాజకీయాల మూలాన దురభిమానానికి దారితీసింది (ఉదాహరణకు తమిళనాడు). కేరళ, కర్ణాటక రాష్ట్రాలు తమ భాషాభిమానాన్ని రాజకీయంగా చాటుకుంటున్నాయి. తెలుగునాట మాత్రమే ఉదారవాద చరిత్ర వల్ల ఇంగ్లీష్ మోజులో మాతృభాష ఉనికికి ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుతం దేశంలో త్రిభాషా సూత్రం అమలులో ఉన్నందువల్ల రెండో భాషగా హిందీ బోధన పట్ల వివాదం చోటుచేసుకొంది. ఇంగ్లీషుతో పాటు హిందీ ఒక అనుసంధాన భాషగా ఆరు, ఏడు దశాబ్దాలుగా దేశమంతా వ్యాపించిన తరువాత, ఇప్పుడు కొన్ని రాష్ట్రాలు తమ విద్యాలయాల్లో హిందీని రెండో భాషగా వ్యతిరేకిస్తున్నాయి.రాజ్యాంగరీత్యా హిందీ 'రాజ్యభాష'గా అమల్లోకి వచ్చిన తర్వాత కూడా, ఇంగ్లీషుతో పాటు మిగతా 22 భారతీయ భాషలను సమానస్థాయిగా జాతీయ భాషలుగా ఆమోదిస్తున్నారు. అయితే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల అత్యుత్సాహ ప్రకటనల వల్ల ఇతర భాషలపై హిందీ పెత్తనం వహిస్తున్నదనే భావన బలపడుతున్నది. అధికార రాజకీయాల వివాదాల మధ్య హిందీ బోధన మరోసారి చర్చనీయాంశంగా మారిపోయింది. హిందీ భాషా రాష్ట్రాలు త్రిభాషా బోధన విషయంలో మాతృభాష హిందీతో పాటు ఇంగ్లీషు, సంస్కృతం తప్ప దక్షిణాది భాషలను బోధించడం లేదు. ఆచరణలో హిందీ భాషీయులకు ఇతర భారతీయ భాషలను నేర్చుకోవాలనే ఉత్సాహం లేదు. పైగా దక్షిణాది భాషల పట్ల ఒక అంతర్గత చులకన భావం హిందీని వ్యతిరేకించే వాతావరణాన్ని రాజకీయంగా పెంచి పోషించింది. భాషాపరమైన రాజకీయాలు, ఇష్టాయిష్టాలను పక్కన పెడితే, జనబాహుళ్యంలో హిందీకి ఉన్న వాడుకను తక్కువగా అంచనా వేయలేము. దేశవ్యాప్తంగా వ్యాపార వాణిజ్య రంగాలలో పర్యాటక క్షేత్రంలో, ముంబై సినీరంగం వల్ల, హిందీ గీతాలు, వెబ్ సిరీస్‌లతో హిందీ భాష ఎంతగానో విస్తరించింది. తమిళనాడు, మహారాష్ట్రలకు అక్కడి రాజకీయ పార్టీల, గ్రూపుల అధికార రాజకీయ ప్రయోజనాల రీత్యా హిందీ పట్ల అభ్యంతరం ఉండొచ్చు. కాని ఆచరణలో ఒక ఆధునికభాషగా హిందీని ఎవరైనా సులువుగా నేర్చుకోగలరనే వాస్తవాన్ని నిరాకరించలేం.మరోవైపు ఉత్తరాది హిందీ రాష్ట్రాలలో భోజ్‌పురి, మైథిలి, మాగధి, బొందిలి తదితర ప్రాంతీయ (స్థానీయ) భాషలను హిందీ మింగివేసిందనే వాదనలో బలం లేదు. అక్కడి ప్రాంతీయ మాండలికాలకు హిందీ పాలనా భాషగా ఒక చారిత్రక అవసరంగా పరిణమించింది. ఎలాగైతే గోండి, సవర, బంజారా తదితర భాషలకు పరిమితులున్నాయో వాటికీ అంతే! జాతీయోద్యమ కాలం నుంచి, ఈ దేశంలోని వివిధ భాషల మధ్య ఖడిబోల్ హిందీ ఒక అనుసంధాన భాషగా రూపొందింది. ఇంగ్లీష్‌తో పాటు హిందీ ఈ రోజు దేశ ప్రజలను ఏకం చేసే వాహికగా ఉన్నది. బోధన, శిక్షణ పరంగా కేంద్రీయ హిందీ సంస్థాన్, నిదేశాలయ్ తదితర హిందీ విభాగాల ద్వారా కేంద్ర ప్రభుత్వం గత 50 సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. దక్షిణ భారత హిందీ ప్రచారసభతో పాటు ఇతర ప్రాంతాల హిందీ ప్రచార సంస్థలు ఆ భాషా వ్యాప్తికి కృషి చేస్తున్నాయి. ప్రస్తుతం హిందీ కేవలం ఉత్తరాది భాషగా కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాకుండా, ఇతర భారతీయ భాషలతో పాటు జాతీయ స్వభావాన్ని సంతరించుకొంది. ఒక లంకెగా, అనుసంధాన భాషగా అభివృద్ధి చెందింది. అయితే ఉర్దూ పదాలను తొలగించి సంస్కృత పదభూయిష్టంగా మారిన మాట వాస్తవం. ఇతరత్రా మణిపురి, సంతాలీ భాషలు తప్ప, ఆయా తెగలకు, గిరిజనులకు చెందిన భాషలు విస్తరించే అవకాశం లేదు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల నిమిత్తం ఇంగ్లీషు, ప్రాంతీయ భాషలను నేర్చుకోవలసిందే! మన దేశ కాల పరిస్థితుల్లో జాతీయ%-% అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకుంటే ఇంగ్లీషు -హిందీ తప్ప ప్రత్యామ్నాయాలున్నాయా? విదేశాల్లో ఉద్యోగాల కోసం జర్మనీ, ఫ్రెంచి మొదలైన భాషలను నేర్చుకోవడం అతి కొద్దిమందికే సాధ్యం.

## ప్రభుత్వ హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

బోర్డును ప్రదర్శించింది.ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. "నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, 'మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్' అని తల్లిదండ్రులు బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరుసగా సమావేశమయ్యారు. గంటల వ్యవధిలోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హోంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది.రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

# కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు

మొదటిపేజీ తరువాయి -

ఈ విషయాలు వెల్లడయ్యాయి.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యతా లోపాలు, డిజైన్ల రూపకల్పన, నిర్వహణలో వైఫల్యాలు అంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్, తన తుది నివేదికను జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఆగస్టు 1న ఓ ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రూపొందించిన సారాంశాన్ని జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు.ఈ నివేదికలో కేవలం కేసీఆర్‌నే కాకుండా, పలువురు రాజకీయ, అధికార ప్రముఖులను కూడా బాధ్యులుగా పేర్కొన్నారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకున్నారని, మొత్తం వ్యవహారాన్ని కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)పై నెట్టేశారని కమిషన్ అభిప్రాయపడింది. అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి జవాబుదారీతనం లేకుండా అడ్డగోలు ఆదేశాలు జారీ చేస్తూ పరిపాలనా ప్రక్రియను నిర్వీర్యం చేశారని తెలిపింది.అదేవిధంగా, నాటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషి.. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని అడ్డుకోగల కీలకమైన నిపుణుల కమిటీ నివేదికను తొక్కిపెట్టారని కమిషన్ గుర్తించింది. సీఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ కీలక దస్త్రాలను కేబినెట్ ముందు ఉంచకుండా నిబంధనలు ఉల్లంఘించారని నివేదికలో ఉంది. కేఐపీసీఎల్ బోర్డు సభ్యులు సైతం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నేరపూరిత విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొంది.మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టర్ ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు పొందే అర్హత లేదని, దెబ్బతిన్న ఏడో బ్లాకును సొంత ఖర్చుతో పునరుద్ధరించాలని కమిషన్ ఆదేశించింది.

పలువురు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు డిజైన్లలో లోపాలు, నాణ్యత లేమికి బాధ్యులని తేల్చింది. కాంట్రాక్టర్లకు మేలు చేసేలా తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చారని స్పష్టం చేసింది. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ పియర్లు కుంగిపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై 2024 మార్చి 14న జస్టిస్ ఘోష్‌తో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి -

నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**

"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్‌లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రష్యా సమీపంలో అమెరికా అణు జలాంతర్గాముల మోహరింపు

మొదటిపేజీ తరువాయి - మాట్లాడుతూ అన్నారు. **అసలేం జరిగిందంటే? :** మాస్కోపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తీవ్రంగా యత్నిస్తోంది అమెరికా. దీనిలో భాగంగా ఇప్పటికే రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్‌తో సోషల్ మీడియాలో వాగ్వాదం హద్దులు దాటింది. దీంతో రష్యా మాజీ అధ్యక్షుడైన మెద్వెదేవ్ డెడ్ హ్యాండ్ ఆయుధ వ్యవస్థను గుర్తుంచుకోవాలని ట్రంప్‌ను నేరుగా హెచ్చరించారు. ఈ పరిణామంతో ఉలిక్కిపడిన అమెరికా రెండు అణు జలాంతర్గాములను రష్యాకు అత్యంత సమీపంలో మోహరించినట్లు ప్రకటించారు. "ఒకవేళ ఆ రెచ్చగొట్టే వ్యాఖ్యల వెనుక ఏదైనా ఉద్దేశాలు ఉంటే వాటికి సన్నద్ధమయ్యేందుకు ఇలా చేశా. మాటలు ముఖ్యం. వాటివల్ల కొన్నిసార్లు అవాంఛిత పరిణామాలు తలెత్తవచ్చు. ప్రస్తుత అంశంలో ఇలాంటివి జరగవని ఆశిస్తున్నా" అని తెలిపారు.మాజీ రష్యా అధ్యక్షుడు మరియు రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ డిమిత్రి మెద్వేదేవ్ జారీ చేసిన హెచ్చరికలకు ప్రతిస్పందనగా డొనాల్డ్ ట్రంప్ రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని ఆదేశించారు.ఉ క్రెయిన్ అంశంలో కాల్పుల విరమణకు 10 రోజుల్లో ముందుకు రావాలని ట్రంప్, రష్యాకు హెచ్చరిక చేసిన నేపథ్యంలో మెద్వదేవ్ స్పందించారు. రష్యా వద్ద సోవియట్ హయాం నాటి అణు దాడి సామర్థ్యం ఉందన్నారు.ఇటీవల ఆ అంశంపై ట్రంప్ మాట్లాడుతూ తమ అణు జలాంతర్గాములు తగినచోటే మోహరించి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై మాట్లాడేందుకు పెంటగాన్, అమెరికా నౌకాదళం నిరాకరించాయి. ఇప్పుడు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాత్రం స్పందించారు. అణు వాక్చాతుర్యంతో చాలా, చాలా జాగ్రత్తగా ఉండాలని తాము నమ్ముతున్నట్లు పేర్కొన్నారు.

# 'వనస్థలిపురం-పెద్ద అంబర్‌పేట వరకు డబుల్ డెక్కర్ రోడ్డు

మొదటిపేజీ తరువాయి -

ఎల్బీనగర్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రూ.650 కోట్లతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టామని వివరించారు. త్వరలోనే ఎక్స్‌ప్రెస్ వే అందుబాటులోకి వస్తుందని చెప్పారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు రెండు గంటల్లోనే చేరుకునేలా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించబో తున్నామని ఆయన వివరించారు. ఎన్‌హెచ్-65 ఎక్స్‌ప్రెస్ వే పనులతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకొచ్చినట్లుగా కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి వివరించారు. స్థానికుల భద్రత కోసం ఇదే ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరుతామని ఆయన వివరించారు.కింద వాహనాలు, పైన మెట్రో రైలు వెళ్లేలా రోడ్డు నిర్మించొచ్చని కోమటిరెడ్డి అన్నారు. దీనివల్ల రోడ్డు దాటుతుండగా చోటుచేసుకునే ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. ప్రతిపాదనలతో ఈ నెల 6న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలుస్తానని వివరించారు. ఈ క్రమంలోనే ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు నిర్మించే మెట్రో రైలు ప్రాజెక్టును రామోజీ ఫిల్మ్‌సిటీ వరకు పొడిగి స్తామని కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి పేర్కొన్నారు. జూన్ నాటికి ఎల్బీనగర్‌లో చేపట్టిన టిమ్స్ ఆసుపత్రి అందుబా టులోకి వస్తుందని వెల్లడించారు. రెండేళ్లలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

**మూడు దశల్లో హ్యామ్ రోడ్ల నిర్మాణం :** తెలంగాణ రాష్ట్రంలో హ్యామ్ రోడ్లను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఆర్? అండ్? బీ పరిధిలో మొత్తం 12 వేల కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయ నున్నారు. ఇందులో మొదటి, రెండో ఫేజుల్లో 4,600 కిలోమీటర్ల చొప్పున, 3 దశలో 2,800 కిలోమీటర్ల రహదారులను ఉన్నతీకరణ చేయనున్నారు. ఈ మేరకు రోడ్లు ,భవనాల శాఖ అధికారులు సర్కిళ్ల వారీగా మొటది దశలో చేపట్టే 4,600 కిల ోమీటర్ల రహదారులను(రోడ్లు) గుర్తిస్తున్నారు. కన్సల్టెంట్? ప్రాజెక్టు ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను ఉపయోగి ంచనున్నారు జిల్లా, మండల, గ్రామ స్థాయి రోడ్లకు సం బంధించిన సమగ్ర సమా చారాన్ని నిక్షిప్తం చేయనున్నారు. అందులో రోడ్డు పొడవు వెడల్పు దాని పరిధిలో కల్వర్టులు ఎన్ని వంతెనలు ఎక్క డెక్కడ ఉన్నాయి వాహ నాల రాకపోకల సామర్థ్యం ఎంత? తదితర వివ రాలను యాప్‌లో ఎంటర్ చేస్తున్నారు. యాప్‌లో సేకరించిన వివరాల ఆధారంగా మొదటి విడతలో చేపట్టే రోడ్లను గుర్తిస్తున్నారు.అయితే వాహనదారులపై ఎలాంటి భారం వేయ కుండా రహదారులను ఉన్నతీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# బీసీ రిజర్వేషన్లు.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కీలక ప్రకటన!

మొదటిపేజీ తరువాయి - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినప్పుడు, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, పూర్తిగా బీసీలకే రిజర్వేషన్లు ఇస్తే తాము పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని విమర్శించారు.హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపించారు.42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు.

# ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

మొదటిపేజీ తరువాయి -

ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆగష్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు అందరికి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

**ఈ బస్సుల్లో మాత్రమే..** ఆగస్టు 15వ తారీఖున ఈ పథకం అమలుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ముందు మహిళలకు ఎన్నో స్కీములు చెప్పామని, దానిలో ఉచిత బస్సు పథకాన్నికి మహిళలు మొగ్గు చూపారు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికయినా జీరో టికెటింగ్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉటుందని మంత్రి స్పష్టం చేశారు.

# మరోసారి వార్తల్లోకి ఎయిరిండియా

మొదటిపేజీ తరువాయి - ఇద్దరు ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారని, చిన్న బొద్దింకల కారణంగా వారు ఇబ్బందిపడ్డారని ఎయిరిండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది వెంటనే స్పందించి అదే క్యాబిన్‌లో వేరేచోట వారికి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. కోల్‌కతాలో ఇంధనం కోసం ల్యాండ్ అయిన సమయంలో బొద్దింకలు ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసినట్లు తెలిపారు.నిర్వహణపరంగా అంతా సక్రమంగా ఉన్నప్పటికీ, గ్రౌండ్ ఆపరేషన్స్ సమయంలో ఈ కీటకాలు ఒక్కోసారి విమానంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుందని ఎయిరిండియా ప్రతినిధి ఆ ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం కోల్‌కతా బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో వెంటనే బెంగళూరుకు మళ్లించారు. మరో విమానంలో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని సంస్థ వెల్లడించింది.

# సెప్టెంబర్ నుంచి రూ.500 నోట్లను నిలిపేస్తున్నారా?

మొదటిపేజీ తరువాయి -

ఈ సెప్టెంబర్ నుంచి ఏటీఎంల్లో రూ.500 నోట్ల పంపిణీని నిలిపివేస్తారని, ఆర్‌బీఐ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిందని, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. దీనిని నమ్మి చాలా మంది దాన్ని ఇతరులకు షేర్ చేసేస్తున్నారు. అయితే ఈ వార్తలో నిజమెంత. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న పోస్టులో, "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఆదేశం ప్రకారం, సెప్టెంబర్ నుంచి ఏటీఎంల్లో రూ.500 నోట్లను నిలిపివేస్తారు. 2026 మార్చి నాటికి 75 శాతం, ఆ తరువాత 90 శాతం ఏటీఎంల్లో కేవలం రూ.100, రూ.200 నోట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కనుక వీలైనంత త్వరగా ప్రజలు తమ దగ్గర ఉన్న రూ.500 నోట్లను ఖర్చు చేయడమే మంచిది" అనే సందేశం ఉంది. దీనితో చాలా మంది సాధారణ పౌరులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ప్రెస్? ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) నిజ నిర్ధరణ చేసి, ఇది ఫేక్ వార్త అని తేల్చేసింది.

**పీఐబీ ఏం చెప్పిందంటే?**

"వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్)ల్లో వైరల్ అయిన ఈ వార్త పూర్తిగా ఫేక్ ఇది ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. ఏటీఎంల నుంచి రూ.500 నోట్లను ఉపసంహరించుకోవడాన్ని నిషేధిస్తూ ఆర్‌బీఐ ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. కనుక ఏదైనా వార్తను షేర్ చేసే ముందు దాని ప్రామాణికతను ధ్రువీకరించుకోవడం మంచిది. ప్రస్తుతం దేశంలో రూ.500 నోట్లు చెల్లుతాయి. అలాగే అవి ఏటీఎంల్లో అందుబాటులో ఉంటాయి" అని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ టీం తెలిపింది.

**ఇదేం కొత్త కాదు!**

ఇలాంటి తప్పుదారి పట్టించే వార్తలు గతంలోనూ వచ్చాయి. 'రూ.500, రూ.2000 నోట్ల ఇకపై చెల్లవు' అని, 'రూ.500, రూ.2000 నోట్లు బ్యాంకులో డిపాజిట్ చేయడానికి చివరి తేదీ ఇదే!' అని, 'రూ.500 నోట్లను ఇకపై మార్కెట్లో ఉపయోగించలేరు' లాంటి నకిలీ వార్తలు ప్రజలను గందరగోళంలోకి నెట్టాయి. అప్పుడు కూడా పీఐబీ ఆ నకిలీ వార్తలను గుర్తించి, ప్రజలను అప్రమత్తం చేసింది.




**నకిలీ వార్తలు నమ్మొద్దు!**

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పీఐబీ కొన్ని కీలక సూచనలు చేసింది. ఆర్‌బీఐ, పీఐబీ లాంటి అధికారిక సంస్థలు తెలిపిన సమాచారాన్ని మాత్రమే ప్రజలు విశ్వసించాలని స్పష్టం చేసింది. తప్పుడు వార్తలను, పుకార్లను నివారించేందుకు, సమాజంలో అనవసర భయాలు, గందరగోళం ఏర్పడకుండా చేసేందుకు, మీకు వచ్చే సందేశాన్ని ఫార్వర్డ్ చేసే ముందు కచ్చితంగా నిజానిజాలను తనిఖీ చేసుకోవాలని స్పష్టం చేసింది.

## నటరాజన్ తో.. ఢిల్లీకి కదిలిన బీసీ నాయకులు.



**కొత్తగూడ తెలంగాణ సేన :** బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని ఢిల్లీకి బయలుదేరిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు .AICC ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి ఢిల్లీకి బయల్దేరిన కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ .రిజర్వేషన్ కల్పించే దిశలో ములుగు జిల్లాలోని బీసీ నాయకులందరూ,సోదరులు అందరూ మద్దతుగా నిలవాలి. బీసీలకు 42%రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం కోరుతూ మంత్రిమండలి నిర్ణయం..స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉద్యోగలా రిజర్వేషన్ల కోసం శాశనసభ ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్.. ఆగస్టు 5.6.7.తేదీల్లో ముఖ్యమంత్రి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీ మినిస్టర్-పొన్నం.ప్రభాకర్ గౌడ్,నేతృత్వంలో బీసీ ప్రతీనిధులతో ఢిల్లీకి వెళ్లనున్న మంత్రులు ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల సహకారంతో రిజర్వేషన్ల సాధనకు ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు సాగుతుంది....! బీసీల కల నెరవేరబోతుందని తెలిపారు వీరి వెంట కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి. గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు. జిల్లా ఓబీసీ నాయకులు వల్లపు రంజిత్ ఉన్నారు.

## జర్నలిస్ట్ మరాఠీ కృష్ణమూర్తి ఇంటికి తేనీటి విందుకు హాజరైన మంద కృష్ణ మాదిగ

### జర్నలిస్టుల బాధ్యత గొప్పది ౹ మంద కృష్ణ మాదిగ



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం రోజు నిర్వహించిన వికలాంగుల సభకు ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనంతరం గజ్వేల్ పట్టణం అశోక్ నగర్ లో గల మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని, మాదిగ జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపులో అన్యాయం జరిగిందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాదిగ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, మాదిగ జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి కృషి చేస్తానని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు, మరాఠీ కృష్ణమూర్తి జర్నలిస్ట్ గా కొనసాగుతూ మంచి గుర్తింపు పొందారని అన్నారు

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ నాటరజన్ మినక్షి తో మాట ముచ్చట

### పార్టీ కష్టకాలంలో పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింఢ్రాల రాందాస్



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 4:** మహబుబాబాద్ జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింఢ్రాల రాందాస్ డిల్లీ ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ నటరాజ మినక్షి తో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై యువత రాజకీయా ల్లోకి రావాలి అంటే కాంగ్రెస్ పార్టీ యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ కోసం, కష్టపడినా, కార్యకర్తలను స్థానిక నాయకులు గుర్తుచే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఇట్టి విషయాపై సానుకూలంగా స్పందించిన నటరాజన్ గారు కాంగ్రెస్ పార్టీ లో యువత బాగా కలిసి పనిచేయాలని పని చేసినా వారికి గుర్తింపు ఉటుంది అని చెప్పారని, పింఢ్రాల రాందాసు పత్రిక ప్రకటనలో తెలియచేయడం జరిగింది...

## వాహన తనిఖీలు నిర్వాహిస్తుండగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని పట్టుకున్న పోలీసులు



**మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం ఆగష్టు 4:** సోమవారం రోజున చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వాహిస్తుండగా అనుమానస్పదంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులను పరిశీలించగా వారి దగ్గర ఉన్న బ్లూ కలర్ బ్రీఫ్ కేస్ లో 12.440 కేజీ ల ఎండిన గంజాయిని తరలిస్తున్నారు అట్టి ముగ్గురిని పట్టుకొని వారి వివరాలు తెలుసుకొనగా 1.లునావత్ సుమన్ తండ్రి రాందాస్, వయస్సుబీ 28 సంవత్సరాలు, లంబాడా, వ్యవసాయం, ఆర్/ఓ జగ్యా తండా గ్రామం, కురవి మండలం 2. ఎలమశెట్టి సాయి కుమార్ తండ్రి వెంకన్న, వయస్సు:29 సం.లు, బీసీ`గౌడ్, కూలీ, ఆర్/ఓ సూదనపల్లి గ్రామం, కురవి మండలం 3. పిట్టల రమేష్ తండ్రి వెంకటయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, బీసీ- గూడ, వ్యవసాయం, ఆర్/ఓ మన్నెగూడెం గ్రామం చిన్నగూడూరు మండలం వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నామోదు చేసి వారిని రిమాండ్ చేయడం జరిగిందని చిన్న గూడూరు మండలం ఎస్సై ప్రవిణ్ వివరాలు వెల్లడించడం జరిగింది.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

### ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ నెల 7వ తేదీన గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ వాల్ పోస్టర్లను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గిర్నిబావి లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెండ్యాల రాజు మాట్లాడుతూ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవా లో జరిగే అఖిల భారత ఓబీసీ 10వ సభలకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల నాయకులు కదారి సురేష్ యాదవ్, కొత్తపల్లి శివ, బోనగిరి స్వామి ముదిరాజ్, కొలిపాక సుధాకర్,మద్దెల కొమురయ్య యాదవ్, ఆలేటి నాగరాజు, నాగెల్లి విజయ్ కుమార్, గాజుల భరత్, సాంబయ్య లు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 04 :** బీహుజురాబాద్ మండలంలోని కొత్తపల్లి గ్రామం ఇందిరానగర్ కాలనీలో గల ప్రాథమికోన్నత పాఠశాలని గౌరవ మండల విద్యాశాఖ అధికారి భూపతి శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. విద్యార్థుల ప్రతిభను పరిశీ లించడం జరిగింది. తదుపరి ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు కాగా ఈ స్పోర్ట్స్ యూనిఫార్మ్ పాఠశాల గణిత ఉపాధ్యాయులైన జొన్నల విక్రమ్ చొరవ మేరకు శ్రీకర ఫౌండేషన్( హైదరాబాద్) శ్రీమతి వినూష అందించడం జరిగింది.

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి...

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### 189 దరఖాస్తుల రాక











**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 04 ( తెలంగాణ సేన ) :** ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. మొత్తం 189 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు. రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 50, డీఆర్డీఓ 17, ఉపాధి కల్పన శాఖ, ఎస్డీసీకి ఎనిమిది చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఆరు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయానికి ఐదు చొప్పున, సెస్, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు మూడు చొప్పున, జీజీహెచ్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.

**భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి**

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని శంకరయ్య, లస్మయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన 28 గుంటల వారసత్వ భూమిని లస్మయ్య కొడుకు రవి.. శంకరయ్యకు తెలియకుండా 2016లో ధరణిలో పట్టా చేసుకున్నాడు. దీంతో శంకరయ్య గత ఏడాది కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వారసత్వ భూమిపై విచారణ చేసి ఇద్దరికీ సమానంగా పంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను సిరిసిల్ల ఆర్డీఓకు పంపగా, అక్కడ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో శంకరయ్య ఫిర్యాదు చేయగా, వెంటనే సిరిసిల్ల ఆర్డీఓను పిలిచి తానూ ఆదేశించినా భూ సమస్యను పరిష్కరించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రేనియా తండాలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన లబ్ధిదారులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం రేనియా తండాలో .. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన లబ్ధిదారులు . తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు... ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు నేడు ముగ్గులు పోశారు కొత్తగూడ మాజీ ఎంపీపీ & కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి... వారుమాట్లాడుతూ..గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసి ప్రతి లబ్ధిదారుని కుటుంబానికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి భరోసనిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ఆనాడు ప్రతి పల్లె పల్లెన గూడాలలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం. ఈనాడు మళ్లీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు చెందుతుంది. గత బిఆర్ఎస్ పాలనలో నిధులతో కూడిన సంక్షేమ రాష్ట్రంలో కూడా ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలు లేవు... మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ ఇండ్ల తోపాటు నిరుపేదలకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు అందజేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా అన్నం తినాలని సంకల్పంతో మన రేవంత్ రెడ్డి , ఉత్తంకుమార్ రెడ్డి మరియు కేబినెట్ మంత్రివర్యులు అందరూ ఆలోచించి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం చిన్నారులకు ఉచిత విద్య, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు మొదటి ప్రాధాన్యత వడ్డీ లేని రుణాలు.. ఉచిత బస్సు సౌకర్యం, ఇలా చెప్పు.కుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన తెలంగాణ రేవంత్ సర్కార్..ఇప్పుడు ఇండ్లు రాని వారు ఎవరు బాధపడొద్దు విడతలు విడతలుగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తుంది ఇది నిరంతరం ప్రక్రియ మన నాయకురాలు సీతక్క ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే మన ఉమ్మడి మండలాలకు వందల కోట్ల పైగా నిధులు తెచ్చి ఈ ప్రాంతాలను అభివృద్ధి కి దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చొరవతో ములుగు అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్

### ఫలించిన సీతక్క పోరాటం..దశాబ్దాల రహదారి సమస్యకు చరమ గీతం

### తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు 9వ సమావేశంలో కీలక నిర్ణయాలు



హైదరాబాద్, 4 ఆగస్టు తెలంగాణసేన : ములుగు జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క దీర్ఘకాలంగా చేస్తున్న పోరాటానికి ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డు 9వ సమావేశంలో ములుగు ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధ్యక్షతన, స్పెషల్ ఇన్వైటీగా మంత్రి సీతక్క నేతృత్వంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మురళి నాయక్, వెడ్మ బొజ్జు పటేల్, రాందాస్ నాయక్‌లు పాల్గొన్నారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, %ాజజఖీ% సువర్ణ గారితోపాటు పలువురు అధికారులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి, వైల్డ్ లైఫ్ ప్రాంతాల గుండా రోడ్లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, సబ్‌స్టేషన్ల నిర్మాణం, స్టాండింగ్ కమిటీ ఏర్పాటు వంటి అనేక అంశాలపై చర్చ జరిగింది. అలాగే మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ గ్రామంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన 0.80 హెక్టార్ల అటవీ భూమిని బదిలీ చేయడంపై నిర్ణయం తీసుకున్నారు. నివాస ప్రాంతాల్లో అటవి జంతుల కట్టడి కోసం నాలుగు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేయాలని, ఎకో టూరిజాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని, అరణ్య భవనలో ప్రత్యేకంగా టైగర్ సెల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మంత్రి సీతక్క దీర్ఘకాలంగా చేస్తున్న పోరాటం ఫలితంగా ములుగు ఏజెన్సీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వైల్డ్ లైఫ్ బోర్డు అనుమతులిచ్చింది. మంత్రి సీతక్క ప్రతిపాదనలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సీతక్క చొరవతో ఏజేన్సీ గ్రామాల్లో 10 సంత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రహదారుల సమస్యలకు ముగింపు లభించింది. ప్రధానంగా ములుగు జిల్లాలోని కంతనపల్లి, లవ్వాల్, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల కొత్తగూడ నుండి దుబ్బగూడెం వరకు రహదారుల నిర్మాణం కోసం చాలా కాలంగా సీతక్క ఫైట్ చేస్తున్నారు. కాని అటవి, పర్యవరణ చట్టాల కారణంగా రహదారుల నిర్మాణానికి అటవి శాఖ అడ్డుచెబుతోంది. అయితే సోమవారం నాడు జరిగిన తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు 9వ సమావేశం ఎట్టకెలకు ఆయా గ్రామాల రహదారుల నిర్మాణానికి అంగీకరించింది. మంత్రి సీతక్క ప్రతిపాదించిన ఆయా గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. అలాగే పాకాల కొత్తగూడలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి క్లియరెన్స్ లభించింది. తాడ్వాయి, ఏటూరు నాగారం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక సఫారీ వాహనాలపై బోర్డు అనుమతులు మంజూరు చేసింది.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "అడవులతో ఆదివాసీల జీవితం అనుసంధానమై ఉంది. అటవి చట్టాలు రాక ముందే వారంతా అడవిలోనే నివసిస్తున్నారు. వారి అభివృద్ధికి చట్టాలు అడ్డుకాకూడదు. పోడు భూములకు సరైన సరిహద్దులు గుర్తించాలి. అటవీ భూమి పేరుతో ఆదివాసీలకు ఇబ్బందులు కలిగించకూడదు. వారి జీవితాన్ని కాపాడాలంటే వారి అవసరాలకు అనుగుణంగా చట్టాల అమలు అవసరం. మా ప్రాంతాల్లో రహదారులు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదు" అని స్పష్టం చేశారు. రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాల్లో ఉన్న ఆవాసాలకు విద్యుత్, ఆసుపత్రి వంటి మౌళిక వసతులు కల్పించడానికి అభ్యంతరాలు ఎందుకని అటవి శాఖ అధికారులను ప్రశ్నించారు. పోడు భూముల సాగుకు అవసరమయ్యే విద్యుత్ కనెక్షన్ల మంజూరును అడ్డుకోవద్దని సూచించారు. పోడు రైతుల అభ్యంతరాలు తెలుసుకునేందుకు జిల్లా ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సీతక్క ప్రతిపాదనల పట్ల తెలంగాణ వైల్డ్ లైఫ్ బోర్డు సానుకూలంగా స్పందించింది. ములుగు ప్రాంత అభివృద్ధికి సహకరించిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు, వైల్డ్ లైఫ్ బోర్డు సభ్యులకు మంత్రి సీతక్క ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు....

## జడ్చర్ల మార్కెట్ యార్డ్ అభివృద్ధికి మరో అడుగు - రూ. 1.75 కోట్ల నిధులు మంజూరు

### - ఎమ్మెల్యే హస్తక్షేపంతో మార్కెట్ అభివృద్ధికి కొత్త ఊపిరి

### - వర్షాకాలంలో రైతులకు ఊరట - గాల్వాలూమ్ షీట్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు

### -ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృషికి రైతుల నుండి కృతజ్ఞతలు



**జడ్చర్ల, ఆగస్టు 4, తెలంగాణసేన :** జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, గాల్వాలూమ్ షీట్ రూఫింగ్‌తో కూడిన కవర్డ్ షెడ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.75 కోట్ల నిధులను ఈరోజు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుకు జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ప్రత్యేక కృషి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నూతన కవర్ షెడ్ నిర్మాణం ద్వారా రైతులకు వర్షాలు, ఎండల సమయంలో కూడా మద్దతు ధరపై ధాన్యం అమ్మే అవకాశాలు మెరుగవుతాయని మార్కెట్ యార్డ్ సిబ్బంది తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిధిలో వృద్ధి చెందుతున్న వ్యవసాయ లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణం కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా %ూవీజ% చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్, కార్యవర్గం సభ్యులు,రైతులు, మార్కెట్ యార్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఉద్యోగ అవకాశాలు




**తెలంగాణసేన :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని తూప్రాన్ రోడ్ లో గల శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ ఈద నాగరాజు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ లో ఉన్నాయని, గజ్వేల్, తూప్రాన్, రాయపోల్ ,దౌల్తాబాద్, తొగుట, భూం పల్లి,కొండపాక నంగునూరు, కుకునూరు పల్లి జగదేవపూర్, మర్కుక్, వర్గల్, ములుగు, మండలాల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అభ్యర్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల పురుషులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నెలకు 18 వేల రూపాయల సాలరీ ఇవ్వడం జరుగుతుందని నిరుద్యోగులు ఉద్యోగం చేయాలి అనుకునేవారు 9505048099 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి





**సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ రమేష్ ఆగస్టు 04:- తెలంగాణ సేన :**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామపంచాయతీ లోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా మానవత్వానికి మారుపేరు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం సిలివేరు లింగస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలిచి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడంతో పాటు తన పిల్లలను గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత స్వయాన తానే తీసుకుంటానని. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని హామీ ఇచ్చిన మహానుభావుడు చలమల్ల కృష్ణ రెడ్డి పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ఉండుకుంటు ప్రజలకు అన్ని విధాలుగా సేవ చెయ్యడమే తన అంతిమ లక్ష్యం అని సూచించారు దానితో పాటు ప్రభుత్వం నుండి మృతి చెందిన కుటుంబానికి వర్తించే పథకాలు అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు హరికుమార్ చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం బోయ నర్సింహ్మా, ఎల్లంకి నరేష్ గౌడ్, పగిళ్ల శ్రీను, సికలమెట్ల అనిల్, కాటం శ్రీశైలం యాదవ్, చర్ల కృష్ణ, సిలువేరు నవీన్ సిలువేరు శివ, సిలివేరు నరేందర్, తదితరులు ఉన్నారు.

## డి ఏ ఓ స్వరూప రాణిని కలిసిన ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ సరూప రాణిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ గా నూతనంగా నియామకమైన స్వరూప రాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

మంగళవారం 05 - 08 - 2025

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ**

**జీజీహెచ్, వైద్య కళాశాలల సందర్శన**

**వైద్యాధికారులతో సమీక్ష**





**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,ఆగస్టు 04 :** రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని,తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు.సోమవారం ఆయన నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి,వైద్య కళాశాలలను సందర్శించారు.ముందుగా జీజీహెచ్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఒక్కో విభాగం వారీగా అందిస్తున్న వైద్య సేవల గురించి.చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.సదుపాయాల మెరుగుదల కోసం తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ పాలసీకి అనుగుణంగా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని హితవు పలికారు.మెరుగైన చికిత్సతో పాటు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ,ఆసుపత్రులలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారని ప్రశంసించారు.ఈ అవకాశాన్ని వినియోగించుకుని,కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని, తద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దాలని వైద్యులకు హితవు పలికారు.ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వారి మనోభావాలు గౌరవిస్తూ సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని అన్నారు.చికిత్స వివరాలను రోగి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని,తద్వారా వారిలో నమ్మకం పెంపొందించాలని సూచించారు.అనంతరం మెడికల్ కాలేజీ పనితీరుపై ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తో కలిసి సమీక్షించారు.వైద్య విద్యార్థుల శిక్షణలో భాగంగా కమ్యూనిటీ ఆరోగ్య శిబిరాల నిర్వహణపై చైర్మన్ తారిఖ్ అన్సారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.జీజీహెచ్ కు మెడికల్ కాలేజీ అనుబంధంగా ఉన్నందున దీని వల్ల రోగులు,వైద్య విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. జీజీహెచ్,మెడికల్ కాలేజీల పనితీరు,నిర్వహణకు సంబంధించి సమగ్ర అంశాలను పొందుపరుస్తూ కమిషన్ కార్యాలయానికి నివేదికలు పంపాలని చైర్మన్ సూచించారు.కాగా,ఆసుపత్రి,మెడికల్ కాలేజీలను సందర్శించిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్ లు పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.సమీక్షలో వివిధ విభాగాల హెచ్ఓడీలు,డాక్టర్లు,వైద్య కళాశాల ప్రొఫెసర్లు,అసోసియేట్ ప్రొఫెసర్లు,వైద్యాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో మగ్గుతున్న జీవిత ఖైదీలు

**న్యాయస్థానం తీర్పు గడువు ముగిసిన**

**గాని జైల్లోనే మగ్గుతున్న ఖైదీలు**

**కుటుంబ సభ్యుల తమ వారి కోసం ఎదురుచూపులు..**

**రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి**

**సత్ప్రవర్తన గల ఖైదీలను విడుదల చేయాలి**

**ఖైదీల కుటుంబ సభ్యుల విజ్ఞప్తి**

**జైల్ శాఖ ప్రభుత్వానికి నివేదిక అందజేయాలి**




**కబురు న్యూస్, తెలంగాణ ఆగస్టు 04 :** క్షణిక ఆవేశం... అనాలోచితంగా. సినిమా ప్రభావంతోను. పక్కవారి ప్రోత్బలంతో. ఆవేశంతో, మద్యం మత్తులో చేసిన ఒక నేరం. జీవితాంతం శిక్ష అనుభవించాల్సి పరిస్థితి నెలకొంది. తెలిసో, తెలియక కొన్ని కేసుల్లో ఇరుక్కున్న వారి పరిస్థితి జైలు లో దుర్భరంగా మారింది . న్యాయస్థానం ఇచ్చిన తీర్పు గడువు ముగిసిన గాని, జైలు వారి నివేదికను ప్రభుత్వానికి పంపడంలో చేస్తున్న జాప్యం వల్ల, దశాబ్దాల కాలంగా జైల్లోనే ఖైదీలు మగ్గుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కామరెడ్డి జిల్లా మద్నూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన శంకర్ సింగ్ చౌవాన్, 2021 లో దారి దోపిడికి పాల్పడే కాకుండా, హత్యకు పాల్పడిన నేరారోపణపై ఆయనకు న్యాయస్థానం జీవిత ఖైదీ విధించింది. ఆయనకు 14 ఏళ్ళు జైలు శిక్ష విధించింది. 14 ఏళ్లు గడిచిపోయి 24 ఏళ్లు గడుస్తున్న, ఇప్పటికీ శంకర్ సింగ్ చౌహాన అనే ఖైదీ జైల్లో మగ్గుతున్నారు. తనకు మానవతా దృక్పథం తోప్రభుత్వం విడుదల చేయాలంటూ శంకర్ సింగ్ చౌహాన్ పలుమార్లు జైలు శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి వినతులు సమర్పిస్తున్న ఇప్పటికీ ఆయనకు జైలు శాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపకపోవడంతో జైల్లో 24 ఏళ్లుగా జైల్లోనే తన జీవితం గడిచిపోతుంది. ఇది ఒక శంకర్ సింగ్ చౌహాన్ కథనే కాదు.. ఇలాంటివారు మన తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లా కేంద్ర జైలలో మగ్గుతున్నారు . తెలంగాణ రాష్ట్రంలో చంచల్గూడా సెంటర్ జైల్, హైదరాబాద్, చరపల్లి సెంట్రల్ జైలు, నిజామాబాద్ సెంటర్ జైలు. సంగారెడ్డి సెంట్రల్ జైలు ఉండగా 5,777 మంది జీవిత ఖైదీలు ఉన్నారు. వీరిలో కూడాం మహిళల ఖైదీలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత దృక్పధాన్ని ఖైదీలపై చాటుకున్నారు. తెలిసి తెలియక చేసిన తప్పులకు జీవిత ఖైదీ అనుభవిస్తు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసి సమాజంలోఒక మంచిగా మనిషిగా చూడాలని సంకల్పంతో జూలై మూడున, 2024లో, 213 మంది ఖైదీలను విడుదల చేసింది. జులై మూడవ తేదీ ఉదయం 178 మంది పురుషులు, 35 మంది మహిళలతో సహా 213 మంది ఖైదీలను సత్ప్రవర్తన కింద విడుదల చేయడం, ఇది చరిత్రరాతకమైన నిర్ణయం. ప్రస్తుతం స్వతంత్ర దినోత్సవ వేడుకలు దగ్గర పడుతున్నాయి. జైలు శాఖ స్పందించి దశాబ్దాల కాలంగా మగ్గుతున్న ఖైదీలను, విడుదల చేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ ఆదేశం మేరకు సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని జైలు శాఖ అధికారులు ఏ ,ఏ జైలులలో న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు గడిచి పోయినప్పటికీ జైల్లోనే అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేయాలంటూ, దశాబ్దాల కాలంగా తమ కుటుంబాలు సభ్యులు జైల్లో ఉంటున్నారని వారి రాక కోసం వారి కుటుంబ సభ్యులు నిరీక్షిస్తున్నారు.. జైలు, కరెక్షనల్ సర్వీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, దశాబ్దాల కాలంగా జైల్లో గడుపుతున్న ఖైదీల విడుదల కోసం, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలంటూ ఖైదీల కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు

# తెలంగాణ యూనివర్సిటీలో పీజీ విద్యార్థిని ఆత్మహత్య

**ఆమె స్వగ్రామం కిష్టాపూర్**

**సోమవారం మధ్యాహ్నం ఇంటికి చేరిన మృతదేహం**

**అశ్వినికి కన్నీటి వీడ్కోలు**



**కబురు న్యూస్, తెలంగాణ ఆగస్టు 04 :** క్షణిక ఆలోచన.. ఓ నిండు ప్రాణం బలైంది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన తోటి స్నేహితులతో కలిసి, ఎంతో ఆనందంగా గడిపిన ఆ విద్యార్థిని మనసులో ఏమైందో ఏమో తెలియదు.. కానీ ఒకేసారి వసతి గృహం లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. తోటి విద్యార్థులు కూడా ఆ విద్యార్థిని ఎప్పుడు ఇలా చేస్తుంది అనుకొని ,ఒక పది నిమిషాలు ఆలోచించారు, ఎంతకు ఆ విద్యార్థిని బయటకి రాకపోవడంతో. విద్యార్థులు కిటికీ ద్వారా చూడగా, వసతి గృహం లో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది తెలంగాణ యూనివర్సిటీ పీజీ చదువుతున్న విద్యార్థిని దండు అశ్విని (24). ఈ ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకోగా, కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం, విద్యార్థిని స్వగ్రామం కిష్టాపూర్ లో ఆమె కుటుంబ సభ్యులకు కళాశాల నుంచి సమాచారం అందింది. అప్పటికే చికిత్స నిమిత్తం దోమకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా అశ్విని మృతి చెందినట్లు తోటి విద్యార్థులు తెలిపినట్లు దండు అశ్విని తండ్రి సాయిలు తెలిపారు. సాయంత్రం వరకు తన తోటి మిత్రులతో ఎంతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండి ఒకేసారి గదిలోకి వెళ్లి అశ్విని ఆత్మహత్య చేసుకోవడం వెనుక, ఈ సమస్య ఉందో కుటుంబ సభ్యులకు సమాచారం అందలేదు. అశ్విని ఫోన్ డేటా చూస్తేనే అసలు అశ్విని ఆత్మహత్యకు గల కారణాలు తెలిసే అవకాశాలు ఉన్నాయని పోలీసులు వెల్లడిస్తున్నారు. సోమవారం పోస్టుమార్టం చేసి విద్యార్థిని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సోమవారం సాయంత్రం విద్యార్థిని స్వగ్రామమైన కిష్టాపూర్ కు మృతదేహం చేరుకుంది. కన్న కూతురు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉంటుందని ఆశించిన అశ్విని కన్న తల్లిదండ్రులు సాయిలు, సాయవ్వ శోక సంద్రంలో మునిగిపోయారు. కిష్టాపూర్ లో ఎకరం పొలం సాగు చేసుకుంటూ , కూలి నాలి చేసుకుంటూ అశ్విని తల్లి తండ్రి సాయిలు, సాయవ్వ తన ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు చదివిపిస్తున్నారు. పెద్ద కూతురు అశ్విని తెలంగాణ యూనివర్సిటీలో పిజి చదువుతుండగా. రెండవ కుమార్తె అనుషిత డిగ్రీ పూర్తిచేసుకుంది, మూడవ కుమార్తె అభిజ్ఞ ఇంటర్ చదువుతున్నారు. దళిత కుటుంబమైన సాయిలు కుటుంబం చేతుల కష్టంతో కష్టపడి తన ముగ్గురు పిల్లల్ని ఉన్నత స్థాయిలో ఉండాలని ఎంతో ఆశించారు. తన పెద్ద కూతురు అశ్విని పీజీ చదువుతుంది అంటే, ఆమె తల్లిదండ్రుల ముఖంలో ఎంతో ఆనందం కనిపిస్తుంది. తన పెద్ద కూతురు ఇంటికి వచ్చిందంటే ఒక పండుగ, ముగ్గురు పిల్లలు ఆడుతూ పాడుతూ ఇంట్లో వాళ్ళు పట్టే గొలుసులా చప్పుళ్లతో మహాలక్ష్మి ఇంట్లో తిరుగుతుందా అన్న విధంగా ఆ ఇంట్లో సంబరాలు కనిపించేవి. అమ్మ నాన్న, చెల్లెలు బాగా కష్టపడి చదవండి, ఉన్నత చదువులు చదువుదాం.. పదిమందికి ఆదర్శంగా నిలుద్దాం.. అని చెప్పి వెళ్లిన ఆ అశ్విని కనిపించని లోకానికి వెళ్లడంతో, ఆమె కుటుంబం జీర్ణించుకోలేక పోతుంది. తన కూతురు ఉన్నత స్థాయిలో ఓ మంచి ఉద్యోగంలో ఉంటుందని ఆశించిన ఆ తల్లిదండ్రులకు కన్నీళ్లు మిగిలింది ఆ అశ్విని.సోమవారం మధ్యాహ్నం కామారెడ్డి నుంచి అశ్విని మృతదేహం కిష్టాపూర్ కు చేరుకుని. కిష్టాపూర్ ఊరు ఊరంతా అశ్విని చివరి చూపు చూడనికి తరలివచ్చారు. కుటుంబ సభ్యుల రోదన పలువురిని కంటతడి పెట్టించింది. ఎప్పుడు ఎంతో ఉత్సాహంగా, ఎంతో ఆనందంగా గడిపే తన కూతురు అశ్విని, తమకు కనిపించని లోకానికి వెళ్లిపోయింది అంటూ .. సాయిలు, సాయవ్వ కంఠతడి పెట్టారు. అశ్వినికి కన్నీటితో వీడుకోలు పలికారు కిష్టాపూర్ గ్రామమంతా

# పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది

**హైదరాబాద్ను గోబల్క్యాపబిలిటీ సెంటర్కు హబ్ గా మార్చాం**

**గ్లోబల్క్యాపబిలిటీ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడిన**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**కబురు న్యూస్, తెలంగాణ ఆగస్టు 04 :** పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే హైదరాబాద్ను గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల కు హబ్గా మార్చామని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా దిగ్గజం ఎలీ లిల్లీ హైదరాబాద్లో ఏర్పాటు చేసిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ను మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ చరిత్రలో ఈ ఘట్టం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. పారిశ్రామిక అభివృద్ధి సహా అన్ని రంగాల్లో తెలంగాణను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపడమే తమ లక్ష్యమని, ఆ దిశగా చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ జీసీసీ హబ్గా ఎదగడం ఒక నిదర్శనమని చెప్పారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. “తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఎలీ లిల్లీ వంటి ప్రపంచ స్థాయి సంస్థ హైదరాబాద్కు రావడం గర్వకారణం. ఇప్పటికే హైదరాబాద్లో 2 వేలకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు, 200 అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయి. దేశంలో తయారవుతున్న టీకాలలో ప్రతి మూడో టీకా ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. జీనోమ్ వ్యాలీ దేశంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధనాభివృద్ధి కేంద్రంగా ఉంది. ఈ విజయం హైదరాబాద్లోని ప్రతిభ, పాలసీ దృఢత, బలమైన మౌలిక సదుపాయాలకు నిదర్శనం. మధుమేహం, క్యాన్సర్, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ వంటి రంగాల్లో ఎలీ లిల్లీ చేసే కృషి ఒక ‘గేమ్ ఛేంజర్’ అవుతుంది. పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. హైదరాబాద్లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు ఇకపై తెలంగాణ కుటుంబ సభ్యుల్లాంటి వారే. వారి సహకారంతో తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా, ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్గా అభివృద్ధి చేస్తాం” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు ఎలీ లిల్లీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డియాగో రావ్ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలోవ్ టకర్ , మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ అరోరా ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

## బాక్సింగ్ విజేతను అభినందించిన కాసాని జ్ఞానేశ్వర్



**బన్సీలాల్ పేట్, ఆగస్టు 4, తెలంగాణసేన :** ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో అండర్ 15 కేటగిరిలో బంగారు పతకం సాధించి విజేతగా నిలిచిన మంగళ్ హాట్ కు చెందిన ఎం.రామ్ చరణ్ లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ అభినందించారు. చిన్న వయసులోనే అసమాన ప్రతిభ కనబరుస్తున్న రామ్ చరణ్ జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని ఆయన అన్నారు. త్వరలో ఉత్తరప్రదేశ్ లోని నోయిడాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో కూడా రామ్ చరణ్ తన సత్తా చాటాలని ఆయన అన్నారు. తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని వీరేష్, ముదిరాజ్ మహాసభ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టి సురేందర్, మంగళ్ హాట్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హలో బీసీ ఛలో ఢిల్లీ బయలుదేరిన మానుకోట బీసీ బిడ్డలు



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఆగష్టు 4:** సోమవారం రోజున చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి మహబుబాబాద్ జిల్లా కు చెందిన వివిధ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు 5, 6, 7, తారీఖు నాడు జరిగే బీసీల 42%రిజర్వేషన్ పార్లమెంట్లో బిల్లు ఆమోదం కావడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఢిల్లీ పోరుబాట కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి కమాలాకర్,పింద్రల రాందాస్ దేశెట్టి మల్లయ్య, కొట్టం రాము,విరేందర్ మండల అల్లం నాగేశ్వరరావు, కురేల్లి సతీష్, గొల్లపల్లి ప్రభాకర్, కంబాల ముసలయ్య రాజు గౌడ్, రాజు , జమిల్, ఇంద్రారెడ్డి, ఫెరోజ్ పాషా,ఖాజా, బండారు దయాకర్, బంజర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మోజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం -కోటే స్వామి




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయం అని బీజేపీ నాయకుడు కోటే స్వామి అన్నారు.సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బీజేపీ యువ నాయకుడు కోటె స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రతి వార్డులో ప్రజలు మోడీ ప్రభుత్వం వైపు చూస్తున్నారని, మోడీ ప్రభుత్వంతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక ఇరిగేషన్ అధికారుల లోపాలు



**కబురు న్యూస్, తెలంగాణ ఆగస్టు 04 :** లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లోపించినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ విషయంపై ప్రత్యేక ఒక కమిషన్ను ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలను పూర్తిగా అధ్యయనం చేసి,రాష్ట్రప్రభుత్వానికి నివేదిక అందజేసింది కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ 10 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ రిపోర్టులో ఇరిగేషన్ అధికారుల లోపాలు ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఈటల రాజేందర్ తోపాటు పలువురు అధికారులను బాధ్యులుగా తేల్చింది. సిడబ్ల్యుసి నిబంధలను ఉల్లంఘించారని తెలిపింది.

## దేశం గర్వించదగ్గ గిరిజననేత జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర సంతాపం



**కబురు న్యూస్, తెలంగాణ ఆగస్టు 04 :** దేశం గర్వించదగిన గిరిజన నేత, జారండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ గారి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. జారండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో, గిరిజన సమస్యల పరిష్కారంలో మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ని ముఖ్యమంత్రి కొనియాడారుమీవడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబు సోరెన్ మొదటి నుంచి మద్దతుగా నిలిచారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన బలమైన వాదన వినిపించారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. 8 సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార?ండ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. శిబు సోరెన్ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుమారుడు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 - 08 - 2025

# క్షుద్రపూజల అనుమానంతో వ్యక్తిని చంపి జననాంగాలు కోసి

**రెండు వారాల క్రితం గ్రామంలో ఓ మహిళ మృతి**

**ఆమె మృతికి మంత్రతంత్రాలే కారణమని గ్రామస్థుల అనుమానం**

**భయంతో ఊరు విడిచి అత్తారింటికి వెళ్లిపోయిన బాధితుడు**

**గ్రామంలోని పశువులను తీసుకెళ్లేందుకు వచ్చి గ్రామస్థుల చేతిలో మృతి**




ఒడిశాలోని గజపతి జిల్లాలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. క్షుద్ర పూజలు చేస్తున్నాడనే అనుమానంతో 35 ఏళ్ల వ్యక్తిని గ్రామస్థులు దారుణంగా హత్య చేశారు. గుండు కొట్టి చంపడమే కాకుండా, అతడి జననాంగాలను సైతం కోసివేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ దారుణం మోహనా పోలీస్ స్టేషన్ పరిధిలోని మలసపదర్ గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు రెండు వారాల క్రితం గ్రామంలో ఒక మహిళ చనిపోయింది. ఈ మరణానికి క్షుద్ర పూజలే కారణమని, ఆ వ్యక్తిపై గ్రామస్థులు అనుమానం పెంచుకున్నారు. గ్రామస్థుల నుంచి బెదిరింపులు రావడంతో ఆ వ్యక్తి తన కుటుంబాన్ని తీసుకొని గంజాం జిల్లాలోని అత్తగారింటికి వెళ్లిపోయాడు. ఊళ్లోని తన పశువులను చూసుకోమని వదినను కోరాడు. శనివారం తన పశువులను, మేకలను తీసుకెళ్లడానికి తిరిగి గ్రామానికి రాగా, గ్రామస్థులు అతడిని కిడ్నాప్ చేశారు. ఆ తర్వాత అతడిని గొంతు పిసికి చంపి, జననాంగాలను కోసివేశారు. అనంతరం శవాన్ని సమీపంలోని హరభంగీ డ్యామ్‌లో పడేశారు. ఆదివారం ఉదయం రిజర్వాయర్ నుంచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం కోసం పంపించారు. ఈ ఘటనకు సంబంధించి గ్రామానికి చెందిన 14 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సురేష్ చంద్ర త్రిపాఠీ తెలిపారు.

# గ్రానైట్ క్వారీలో ప్రమాదం - ఆరుగురు మృతి

**బాపట్ల జిల్లా బల్లికురవ సమీపంలోని ఓ గ్రానైట్ క్వారీలో ప్రమాదం**

**ప్రమాద సమయంలో క్వారీలో పనిచేస్తున్న 16 మంది కార్మికులు**



బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని బల్లికురవ సమీపంలోని సత్యక్రిష్ణ గ్రానైట్ క్వారీలో ప్రమాదం జరిగింది. గ్రానైట్ క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. ప్రమాద సమయంలో క్వారీలో పనిచేస్తున్న 16 మంది కార్మికులు ఉన్నారు. మృతులు ఒడిశా వాసులుగా ప్రాథమికంగా గుర్తించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతుదన్నాయి. ఇప్పటి వరకు 4 మృత దేహాలను వెలికి తీశారు. తీవ్రంగా గాయపడిన మరో 8 మంది కార్మికులను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికారులు భావిస్తున్నారు. క్వారీ ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడారు. సహాయక చర్యలు వేగవంతం సూచించారు. ఘటనపై సీఎం చంద్రబాబు విచారం: బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడడంతో పలువురు మృతి చెందారు. ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ జరపాలని ఆదేశించారు. గ్రానైట్ క్వారీలో పలువురు కార్మికులు దుర్మరణం పాలవడం తనని తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా నన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు లోకేశ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రమాదంపై మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికూమార్ స్పందించారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిబంధనల మేరకు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# ఏపీలో సోలార్ ప్రాజెక్టులకు వేగంగా అడుగులు

**తొలిదశలో 3 లక్షల కనెక్షన్లు**

**రాష్ట్రంలో సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం**

**పీఎం కుసుమ్ పథకం కింద 1185 మెగావాట్ల సౌర ప్రాజెక్టులు**

**ఏపీలో సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. పీఎం కుసుమ్ పథకం ద్వారా 1185 మెగావాట్ల ప్రాజెక్టుల స్థాపనకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీనికోసం అవసరమైన 5983 ఎకరాల భూములను డిస్కంలు గుర్తించాయి. సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుతో సర్కార్?కి సబ్సిడీ భారం కొంతమేర తగ్గనుంది.**

**రాష్ట్రంలో సౌర ప్రాజెక్టుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం**



%ఆంధ్రప్రదేశ్?లో పీఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ల వెంట మినీ సౌరవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు టెండర్లలో యూనిట్‌కు కనిష్ఠంగా రూ.3.19 గరిష్ఠంగా రూ.3.60 ధరను గుత్తేదారులు కోట్ చేశారు. ఈ పథకం కింద 1185.80 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డిస్కంలు ఈ సంవత్సరం మార్చిలో సర్కిళ్ల వారీగా టెండర్లు పిలిచాయి. త్వరలో వాటిని గుత్తేదారులకు కేటాయించనున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టులు పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. ఈ దృష్ట్యా ప్రాజెక్టుల కేటాయింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. వీటి కోసం ఇప్పటికే 5983 ఎకరాల మేర భూముల గుర్తింపు పూర్తైంది. పీఎం కుసుమ్ కింద మొదటిదశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని కోసం 1185 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డీపీఆర్‌లను కేంద్రానికి సర్కార్? పంపింది. తర్వాత మరో 2 లక్షల కనెక్షన్లకు సరిపడా ప్రాజెక్టులకు అనుమతి తీసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. దశలవారీగా 3725 మెగావాట్ల మేర మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులు అందుబాటులోకి తేవాలని సర్కార్ భావిస్తోంది. మొదటిదశలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ చేపట్టింది. ఈ పథకం కింద ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు కేంద్రం మెగావాట్‌కు రూ.1.04 కోట్లు రాయితీ కింద అందించనుంది. ఎన్?పీడీసీఎల్ పరిధిలోని 9 సర్కిళ్లలో 610 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డిస్కం టెండర్లు పిలిచింది. శ్రీసత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప సర్కిళ్ల పరిధిలో ప్రాజెక్టుల ఏర్పాటుకు 3055 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూములను గుర్తించింది. సీపీడీసీఎల్ పరిధిలోని 4 సర్కిళ్లలో 355.50 మెగావాట్ల ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వ, ప్రైవేట్ భూములు 1842 ఎకరాలను గుర్తించారు. ఈపీడీసీఎల్ పరిధిలో 220.30 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదించగా దీనికోసం 1086.5 ఎకరాలు గుర్తించారు. వ్యవసాయ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రస్తుతం ఏటా సుమారు రూ.12,000ల కోట్లు సబ్సిడీ కింద రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తోంది. మినీ సౌరవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు వల్ల సర్కార్?కి సబ్సిడీ భారం కొంతమేర తగ్గనుంది. ప్రస్తుతం డిస్కంలు కరెంట్ కొనుగోలు, నిర్వహణ ఖర్చులు, సరఫరా, పంపిణీ నష్టాలు కలిపి యూనిట్‌కు సగటున ధర ఏడున్నర రూపాయలు అవుతోంది. పీఎం కుసుమ్ కింద గరిష్ఠంగా యూనిట్‌కు రూ.3.60 వరకు మాత్రమే గుత్తేదారు సంస్థలు కోట్ చేశాయి. ఈ ప్రకారం యూనిట్‌కు రూ.3.90 చొప్పున ప్రభుత్వానికి మిగలనుంది. ఫీడర్ దగ్గరే ప్రాజెక్టులు ఉండటం వల్ల సరఫరా నష్టాలు మరింత తగ్గుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

# రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో భారీవర్షాలు

**ఆ జిల్లాలో పిడుగులు పడే అవకాశం**

**చిలకలూరిపేటలో లోతట్టు ప్రాంతాలు జలమయం**

**కృష్ణా జిల్లాలో పిడుగుపాటుకు వ్యవసాయ కూలీ మృతి**



రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కృష్ణా జిల్లా కోడూరు మండలం ఇరాలిలో పిడుగుపాటుకు మహిళ మృతి చెందింది. నరసింహపురం గ్రామ సమీపంలోని పొలానికి తోటి కూలీలతో కలిసి గంజాల కొండలమ్మ నాటు వేసేందుకు వెళ్లింది. ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగు పడడంతో కొండలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మహిళలకు గాయాలు కాగా, వారిని అవనిగడ్డ ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కూలీ పనులకు వెళ్లిన భార్య విగత జీవిగా ఇంటికి రావడంతో భర్త వీరబాబు భోరున విలపించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో భారీ వర్షానిరి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలువలు పొంగి రహదారులపై నీరు ప్రవహించింది. ప్రకాశం జిల్లా వెలిగండ్లలో వెలిగండ్లలో ఓ మోస్తరు వాన కురిసింది. వారం రోజులుగా ఎండల తీవ్రతకు ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు వర్షంతో ఉపశమనం పొందారు. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న మూడు రోజులు వాతావరణం వివరాలను ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. రేపు అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు.

**వర్షంతో కాస్త ఉపశమనం :** ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండల పరిధిలో ఓ మోస్తారు వర్షం కురిసింది. మండలంలోని పాపిరెడ్డిపల్లి, గన్నవరం తదితర ప్రాంతాలలో ఓ మోస్తారు వర్షాలు పడ్డాయి. ఓ వారం రోజులుగా తీవ్రమైన ఎండల తీవ్రతకు ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు నేడు కురిసిన వర్షం కాస్త ఉపశమనం కలిగించినట్లైంది. ఉదయం నుంచి తీవ్ర రూపం దాల్చిన భానుడు మధ్యాహ్న సమయానికి ఒక్కసారిగా నల్లని మేఘాలు కమ్ముకొచ్చి ఓ మోస్తారు వర్షం కురవడంతో వెలిగండ్ల మండల ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కనిగిరి ప్రాంతంలో కూడా చిన్నపాటి వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుంచి భారీ వర్షం కురుస్తుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ఇబ్బంది పడిన ప్రజానీకానికి సాయంత్రం వర్షంతో వాతావరణం పూర్తిగా చల్లబడి ఊపిరి పీల్చుకున్నారు. గంటసేపటి నుంచి వర్షం పడుతుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మార్కెట్ సెంటర్, కళామందిర్ సెంటర్, సుబ్బయ్య తోట, చలివేంద్రం బజార్, మద్ది మల్లయ్య వీధిల్లో కాలువలు పొంది నీరు రహదారులపై ప్రవహించాయి.

# బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న లొల్లి... కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

**బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన నేతల మధ్య విభేదాలు**

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు**

**జగదీశ్ రెడ్డి ఓ 'లిల్లిపుట్' అని, కేసీఆర్ లేకపోతే ఆయనెవరని వ్యాఖ్య**

**తనపై కొందరు పార్టీ నేతలే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపణ**

**కవిత వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి ఘాటుగా బదులు, సెటైర్లు**

**కేసీఆర్ శత్రువుల మాటలను కవిత వాడుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపణ**



బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు. తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**

కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# తెలంగాణ వర్సిటీలో విద్యార్థిని బలవన్మరణం

**తెలంగాణ యూనివర్శిటీ సౌత్ క్యాంపస్‌లో ఘటన**

**హాస్టల్ గదిలో ఉరివేసుకొని మృతి చెందిన పీజీ విద్యార్థిని అశ్విని**

**యాజమాన్యంపై విద్యార్థులు ఆగ్రహం**

**అత్యవసర వాహనాన్ని ధ్వంసం చేసిన విద్యార్థులు**



కామారెడ్డి జిల్లా బిక్కనూరులోని తెలంగాణ యూనివర్సిటీ (టీయూ)లో విషాదం చోటు చేసుకుంది. సౌత్ క్యాంపస్ హాస్టల్ గదిలో ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పీజీ తెలుగు విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన అశ్విని (24) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అశ్వినిని ఆసుపత్రికి తరలించేందుకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపస్ ఆవరణలో అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి ఉపయోగించే వాహనాన్ని విద్యార్థులు ధ్వంసం చేశారు. డ్రైవర్‌పై దాడి చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం రేవంత్ ని కలిసిన చిరు.. కారణం ఏంటి?



మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన జూబ్లీహిల్స్‌లోని అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం సుమారు రాత్రి 8 గంటల సమయంలో జరిగింది. సడెన్ గా జరిగిన ఈ భేటీపై రాజకీయ వర్గాల్లోనూ, టాలీవుడ్ ఇండస్ట్రీలోనూ వివిధ ఊహాగానాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ సమావేశం టాలీవుడ్ సినీ పరిశ్రమలో ఏదైనా కీలక విషయంపై జరిగినదా? లేక పూర్తిగా మర్యాదపూర్వక భేటీ మాత్రమేనా? అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ సడెన్ మీటింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, వీరి సమావేశం వెనక అసలు కారణం ఏమై ఉండొచ్చోనన్న చర్చ కూడా ఊపందుకుంది.

# అవయవ దానాల్లో తెలంగాణ టాప్ !!




తెలంగాణ రాష్ట్రం అవయవ దానాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకన్నా ముందంజలో ఉంది. రాష్ట్రంలో నిర్వహిస్తున్న 'జీవన్ దాన్' కార్యక్రమంతో తెలంగాణ జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. ఈ ఘనతను గుర్తించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ జీవన్ దాన్ అధికారులకు అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఆర్గాన్ అండ్ ఇష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ ప్రకటించిన గణాంకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం మిలియన్ జనాభాకు 4.88 రేటుతో దేశంలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది. జాతీయ సగటు కేవలం 0.8గా ఉండగా, తెలంగాణ దాన్ని ఐదు రెట్లు మించి నిలవడం విశేషం. అందుకే తెలంగాణకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు లభించింది. 2012లో ప్రారంభమైన జీవన్ దాన్ కార్యక్రమం ఇప్పటివరకు 673 డోనర్ల నుండి సేకరించిన అవయవాలతో 6309 మందికి ప్రాణాలు నిలిపింది. బ్రెయిన్ డెత్ అయినవారి అవయవాలను గుర్తించి, కుటుంబ సభ్యులను ఒప్పించి, అవసరమైన వారికి వాటిని వేగంగా అందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోంది.

# కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కిటకిటలాడుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్



తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధనే లక్ష్యంగా.. ఢిల్లీ వేదికగా మూడు రోజుల పాటు తెలంగాణ కాంగ్రెస్ భారీ ధర్నా చేసేందుకు ప్లాన్ చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల అధ్యక్షులకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రతీ జిల్లా నుంచి 25 మంది కార్యకర్తలను చర్లపల్లికి తీసుకొచ్చే భాధ్యతను డీసీసీ అధ్యక్షులకు అప్పగించారు. దీంతో ఈ రోజు తెల్లవారుజామున అన్ని జిల్లాల నుంచి కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున చర్లపల్లి రైల్వే స్టేషన్ కు తరలి వచ్చారు. దీంతో ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో చర్లపల్లి రైల్వే స్టేషన్ కొత్త రైల్వే స్టేషన్ కిటకిటలాడుతుంది. మొదటి సారి అక్కడకు వచ్చిన నేతలు రైల్వే స్టేషన్ లో ఫోటోలు, సెల్ఫీలు దిగుతూ.. సందడి చేశారు. ఇదిలా ఉంటే మరికొద్ది సేపట్లో ప్రత్యేక రైలు నాగపూర్ కు భయలుదేరనుంది. అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుడు ఢిల్లీకి ప్రయాణించనున్నారు. కార్యకర్తలు వెళ్లే ట్రైన్ లోనే ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు కుమార్ గౌడ్ ప్రయాణించనున్నారు. వీరు కూడా కొద్దిసేపటి క్రితమే చర్లపల్లి రైల్వే స్టేషన్ వచ్చారు.

# పీనట్ బటర్.. ఇది చేసే మ్యాజిక్ గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



పీనట్ బటర్ కేవలం రుచికరమైన ఆహారమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాల గని కూడా. ఇందులో ప్రోటీన్, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తిని పెంచడానికి.. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మంచి నిద్రకు, గుండె ఆరోగ్యానికి చాలా సహాయపడతాయి. పీనట్ బటర్ కేవలం రుచిగానే కాదు.. ఆరోగ్యకరమైన పోషకాల గని. ఇందులో ప్రోటీన్, శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు, చాలా విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ శరీరానికి శక్తినిచ్చి రోజువారీ అవసరాలకు సహాయపడతాయి. అందుకే పీనట్ బటర్ ను ఒక మంచి ఆహారంగా చూస్తారు.

**గుండె ఆరోగ్యం**

ఈ బటర్ లో ఉండే సహజ కొవ్వులు గుండెకు చాలా మేలు చేస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి, తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలంగా చేసి చాలా వ్యాధుల నుండి కాపాడతాయి.

**బరువు నియంత్రణ**

పీనట్ బటర్ లో పేగులు బాగా పనిచేయడానికి కావాల్సిన ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను సరిగా నడిపిస్తుంది. అజీర్తి, గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని పోషకాలు.. ముఖ్యంగా ఫైబర్, ప్రోటీన్, మంచి కొవ్వులు, రక్తంలో చక్కెర స్థాయిని అదుపు చేస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు దీన్ని తింటే ఆకలిని అదుపు చేసుకోవచ్చు. అనవసరంగా తినకుండా చూసుకోవచ్చు.

**మంచి నిద్ర**

రాత్రి నిద్రపోయే ముందు ఒక చెంచా పీనట్ బటర్ తింటే మన శరీరానికి కావాల్సిన ప్రశాంతత, నిద్రకు సహాయపడే పోషకాలు అందుతాయి. ఇది నిద్ర నాణ్యతను పెంచుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ అనే పదార్థం మెదడులో సెరోటోనిన్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్ర పట్టేలా చేస్తుంది. ఇంకా పీనట్ బటర్‌లో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల వ్యవస్థ సరిగా పనిచేయడానికి చాలా అవసరం. మంచి నిద్ర పట్టడానికి.. అలాగే ఉదయం తేలికగా లేవడానికి ఈ మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. పీనట్ బటర్‌ను తరచూ తింటే పెద్ద ప్రేగులో క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులో ఉండే అర్జినిన్ అనే అమైనో ఆమ్లం గుండె జబ్బుల నుండి రక్షణ ఇవ్వడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బాగా పనిచేయించే ఫైబర్ ఈ బటర్‌లో చాలా ఉండడం వల్ల ఇది ఒక మంచి ఆరోగ్యకరమైన ఆహారంగా గుర్తింపు పొందింది.

# ట్రంప్ పెనాల్టీ హెచ్చరికలతో రష్యా నుంచి చమురు దిగుమతి ఆగిందంటూ వార్తలు.. స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు



ట్రంప్ పెనాల్టీ హెచ్చరికలతో రష్యా నుంచి చమురు దిగుమతి ఆగిందంటూ వార్తలు.. స్పష్టతనిచ్చిన ప్రభుత్వ వర్గాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలుచేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలు గత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపివేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలపై అధ్యక్షుడు ట్రంప్‌కూడా స్పందించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని ట్రంప్‌అన్నారు. అయితే దీనిపై సమగ్రమైన వివరాలు తెలియదన్నారు. ఇక ముందు రష్యా నుంచి ఇంధనాన్ని ఇండియా దిగుమతి చేసుకోదన్న వార్తలు వినిపించాయని, దాంట్లో ఎంత వాస్తవం ఉందో తనకు తెలియదని, ఒకవేళ అదే నిజమైతే అది మంచి నిర్ణయమని, దీనిపై పునరాలోచన చేస్తామని ట్రంప్ అన్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి వివిధ దేశాలపై ట్రంప్ సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ప్రకారం ఇండియాపై 25 శాతం పన్ను పడనున్నది. అయితే రష్యా నుంచి సైనిక వస్తువులు, ఇంధనాన్ని కొనుగోలు చేస్తే భారత్‌పై పెనాల్టీ వేస్తామని ట్రంప్ అన్నారు. కానీ ఎంత పెనాల్టీ కట్టాలన్న దానిపై ఆయన ఏమీ క్లారిటీ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలోనే చమురు దిగుమతి ఆగిందంటూ వస్తున్న వార్తలపై ప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి.

# వ్యాక్స్ చేసిన ఆపిల్ తింటున్నారేమో.. చెక్ చేసుకోండిలా!



నేటి కాలంలో నకిలీ పండ్లు, కూరగాయల అమ్మకాలు పెరిగాయి. ఎక్కువగా మైనపు పూతతో వేసిన నకిలీ ఆపిల్స్ విచ్చలవిడిగా మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఆరోగ్యం కోసమని ఈ ఆపిల్స్ తింటే రివర్స్ అయ్యే ఛాన్సే ఎక్కువ. ఈ చిట్కాల సహాయంతో నకిలీ ఆపిల్స్ గుర్తించి జాగ్రత్త పడండి.

రోజుకో ఆపిల్ తింటే డాక్టర్ అవసరమే రాదని నానుడి. ప్రస్తుత పరిస్థితులు ఈ అర్థాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. మార్కెట్లో వివిధ రకాల నోరూరించే ఆపిల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ.. చాలా వరకూ నకిలీవే అంటే నమ్మలేరు. ఆపిల్ ను మెరిసేలా చేయడానికి చాలా మంది దుకాణదారులు దానిపై మైనం పూస్తారు. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. అందుకే ఆపిల్ కొనడానికి ముందు అది నకిలీదా కాదా అని తెలుసుకోవడం ముఖ్యం.

**వ్యాక్స్ చేసిన ఆపిల్ ఆరోగ్యానికి ప్రమాదకరం**

మైనంతో కూడిన ఆపిల్స్ తినడం వల్ల అనేక రకాల హాని జరిగే ప్రమాదం ఉంది. చాలా సార్లు ప్రమాదకరమైన రసాయనాలు కలిగిన మైనాన్ని ఆపిల్స్ పై ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. దీని వినియోగం కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తుంది.

## వ్యాక్స్ యాపిల్స్‌ను ఎలా గుర్తించాలి?

**వేడి నీటితో శుభ్రం చేసుకోండి**

మార్కెట్ నుండి ఆపిల్ కొనుగోలు చేసిన తర్వాత వాటిని గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి. వేడి చేసిన నీటిలో ఆపిల్స్ వేసి కొన్ని నిమిషాలు అలాగే ఉంచండి. ఆపిల్ ఉపరితలంపై ఏదైనా జిడ్డు లేదా మైనపు లాంటి పొర రావడం ప్రారంభిస్తే అది వ్యాక్స్ చేసినదని అర్థం చేసుకోండి.

**కత్తితో స్క్రాప్ చేయండి**

మార్కెట్ నుంచి ఆపిల్ కొన్న తర్వాత దానిని కత్తితో తేలికగా గీకడం ద్వారా దాన్ని తనిఖీ చేయవచ్చు. దాని నుండి ఏదైనా తెల్లటి పొర రాలిపోతే అది మైనపుతో పూత పూసినదని అర్థం.

**మెరిసే ఆపిల్స్ కొనకండి**


ఆపిల్ కొనేటపుడు ఎల్లప్పుడూ దాని మెరుపును చూడండి. ఆపిల్ చాలా మెరుస్తూ ఉంటే కచ్చితంగా దానిపై రసాయన రంగు వేసి ఉంటుంది. కొన్నిసార్లు తెల్లటి మైనం కారణంగా ఆపిల్ మెరుపు పెరుగుతుంది. నిజానికి సహజ ఆపిల్ మెరుపు తేలికపాటి రంగులో ఉంటుంది.

**వాసన ద్వారా నకిలీ పండ్లను గుర్తించండి**

సహజ ఆపిల్‌లు తీపి వాసనను కలిగి ఉంటాయి. కానీ రసాయన పండ్లలో ఆ వాసన ఉండదు. అలాగని అసహ్యకరమైన వాసనా రాదు.

# పచ్చి అరటికాయ తింటున్నారా..? అయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..











పచ్చి అరటికాయ..దాదాపు అందరికీ తెలిసిందే.. కూరగాయల కోసం మార్కెట్‌కి వెళ్లినప్పుడు తప్పనిసరిగా అరటికాయను చూసే ఉంటారు.. ఎందుకంటే.. పచ్చి అరటికాయను కూరగా, ఫ్రైగా చేసుకుని తింటారు. చాలా మంది దీనిని ఇష్టంగా తింటారు. ఆకుపచ్చ రంగులో ఉండే అరటికాయను తినటం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం...

పచ్చి అరటికాయలో పిండి పదార్థం ఎక్కువగా ఉంటుంది. దీని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి అరటికాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

1 / 5

పచ్చి అరటికాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు..పచ్చి అరటికాయలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

2 / 5

పచ్చి అరటికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి కూడా పచ్చి అరటికాయ మంచిదని నిపుణులు చెబుతున్నారు. పచ్చి అరటికాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

3 / 5

పచ్చి అరటికాయను వివిధ రకాలుగా తీసుకోవచ్చు. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పచ్చి అరటిపండ్లలో ఉండే విటమిన్ సి చర్మానికి మేలు చేస్తుంది. ఇది చర్మంపై ముడతలు, మొటిమలు, మచ్చలను నివారిస్తుంది. చర్మాన్ని యవ్వనంగా ఉంచటంలో కూడా పచ్చి అరటి కాయ తోడ్పడుతుంది.

4 / 5

ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ కొందరు మాత్రం పచ్చి అరటికాయ తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటికాయలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలు ఉన్నవారికి హానికరంగా ఉంటుంది. అలాగే, అలర్జీలు ఉన్నవారు కూడా. కొంతమందికి అరటికాయకు అలెర్జీ ఉండవచ్చు. అలాంటి వారు పచ్చి అరటికాయను తినకూడదు.

# ప్రకృతికి పెన్నిధి పులులు.. ఒకసారి తింటే 30 గంటలు నిద్రపోయే ఈ జీవుల గురించి మీకు తెలుసా..



అడవిలో ఉండే క్రూర జంతువులలో పులి ఒకటి. మన దేశానికి మాత్రమే కాదు బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు పులి. ఈ అందమైన సాటిలేని బలం కలిగిన ఈ పులి అనేక జెండాలు, కోట్లు, ఆయుధాల పైనా, క్రీడా జట్లకు చిహ్నాలుగానూ కనిపిస్తుంది. ప్రకృతి పెన్నిధి పులి జనాభా తగ్గడం ఆందోళన కలిగిస్తుండడంతో పులుల సంరక్షణ కోసం అవగాహన కలిగిస్తూనే ఉన్నారు. అయితే పులలకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. అవి మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. పులులు భూమిపై అత్యంత అందమైన, శక్తివంతమైన జీవులలో ఒకటి. అయితే వీటి ఉనికి ప్రమాదంలో ఉంది. పులులు గుంపులుగా జీవించడానికి ఇష్టపడవు. ఒంటరిగా జీవిస్తాయి. ఈ కారణంగా పులుల స్వభావం, మర్మమైనదిగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ప్రకృతి పెన్నిధిగా భావించే పులుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా తగ్గుతుంది. దీంతో ఆందోళన చెందిన ప్రభుత్వాలు, ప్రకృతి ప్రేమికులు పులుల గురించి అవగాహన పెంచే కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నారు. పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తున్నారు. అయితే పులుల గురించి ఇప్పటి వరకూ తెలియని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం. పులి చారలు ప్రత్యేకమైనవి పులి చారలు మనిషి వేలిముద్రల మాదిరిగానే భిన్నంగా ఉంటాయి. అవును పులి శరీరంపై ఉండే చారలు అన్నిటికి ఒకేలా ఉంటాయని భావిస్తున్నార.. అయితే అది తప్పు. మనిషి వెలి ముద్రలు ఎలా ఒకలా ఉండవో.. పులుల శరీరంపై ఉండే చారలు ఒక పులికి మరొక పులికి పోలి ఉండవు. భిన్నమైన చారలు కలిగి ఉంటాయి. వీటి సహాయంతో పులులను గుర్తిస్తారు. ఈ చారలు వాటి గుర్తింపు మాత్రమే కాదు.. అడవిలో దాక్కోవడానికి కూడా సహాయపడతాయి. ప్రపంచంలోని పులులలో సగానికి పైగా భారతదేశంలోనే.. ప్రపంచంలోనే అత్యధికంగా పులులు భారతదేశంలోనే ఉన్నాయి. జాతీయ పులుల సంరక్షణ సంస్థ ప్రకారం.. భారతదేశంలో 2022 నాటికి 3,682 పులులు ఉన్నట్లు అంచనా తమ చెవులతో సంభాషించుకునే పులులు పులులకు చాలా సున్నితమైన చెవులు ఉంటాయి. అవి శబ్దాలను వినడమే కాదు చెవుల ద్వారా సంభాషించగలవు. పులులు తమ పిల్లలతో సంభాషించడానికి తమ చెవుల వెనుక ఉన్న తెల్లని మచ్చలను ఉపయోగిస్తాయి. అవి తమ చెవుల ద్వారా కూడా ప్రమాదాన్ని సూచిస్తాయి. ఏదైనా ప్రమాదాన్ని పసిగట్టినట్లయితే.. వెంటనే పులి తన చెవులను చదును చేసి పిల్లలకు సంజ్ఞ చేస్తుంది. వారానికి ఒక్క పూట భోజనం.. పులులు ఒకేసారి 18-20 కిలోల మాంసం తినగలవు. వీటికి కడుపు నిండే విధంగా భారీ ఆహారం దొరికితే.. అవి మళ్ళీ ఒక వారం పాటు వేటాడవు. ఇది వాటి శరీరం సహజ అనుకూలతలో భాగం. పులి కడుపు నిండా తింటే.. దాదాపు 30 గంటల పాటు ఏకదాటిగా నిద్రపోతుంది వివిధ రకాల శబ్దాలు చేస్తుంది పులులు గర్జించడమే కాదు.. వివిధ రకాల శబ్దాలు చేస్తాయి. అవి గుర్రుమంటాయి, బుసలు కొడతాయి. మియావ్ అని కూడా అంటాయి. అవి ఈ శబ్దాలను కమ్యూనికేషన్, సంభోగం, తాము ఉండే భూభాగాన్ని గుర్తించడానికి ఉపయోగిస్తాయి. పులి ఒక అంతరించిపోతున్న జాతి గత 100 సంవత్సరాలలో పులుల జనాభా 97% తగ్గింది. అక్రమ వేట, అటవీ నిర్మూలన, మానవ-జంతు సంఘర్షణ పులులు అంతరించిపోవడానికి ప్రధాన కారణాలు. ప్రతి వారం స్మగ్లర్ల నుంచి రెండు పులులు స్వాధీనం సగటున ప్రతి వారం రెండు పులులను స్మగ్లర్ల నుంచి రక్షిస్తున్నారు. పులుల శరీర భాగాల అక్రమ రవాణా ఆసియాలో ఒక పెద్ద బ్లాక్ మార్కెట్. అనేక దేశాలల్లో పులుల శరీర భాగాలను సాంప్రదాయ ఔషధాలలో ఉపయోగిస్తారు. 2 మిలియన్ సంవత్సరాలపైగా జీవిస్తున్న పులులు పులులు భూమిపై దాదాపు 2 మిలియన్ సంవత్సరాలుగా నివసిస్తున్నాయి. ఈ జాతి చాలా పురాతనమైనది. ఇది అనేక వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల నుంచి బయటపడింది. అయితే ఇప్పుడు మానవ కార్యకలాపాల కారణంగా పులుల జాతి ప్రమాదంలో ఉంది. మానవుల కారణంగా వీటి జనాభా దాదాపు 97% తగ్గింది. అడవిలో కంటే బందిఖానాలో ఎక్కువ పులులు ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం జంతుప్రదర్శనశాలలలో, ప్రైవేట్ యజమానుల వద్ద బందిఖానాలో ఉన్న పులులు అడవిలో నివసించే పులుల సంఖ్య కంటే ఎక్కువగా ఉన్నాయి. అమెరికాలోనే దాదాపు 5,000 పులులను బందిఖానాలో ఉంచి పెంచుతున్నారు. అయితే అడవిలో నివసించే పులుల సంఖ్య కేవలం 3,900 మాత్రమే. అయితే పులులు అమెరికాకు చెందినవి కావు.

# చెడిన స్నేహం..



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు భారతప్రధాని నరేంద్రమోదీని మించిన స్నేహితుడు, ఆత్మీయుడు ఈ భూప్రపంచంమీద ఇంకెవ్వరూ లేరనీ, ఉండబోరనీ బీజేపీ నాయకులే కాదు, దేశప్రజల్లో అత్యధికులు కూడా ఎంతోకాలంగా నమ్ముతున్నారు. భౌగోళిక సరిహద్దులు, వాణిజ్యబంధాలు, ఆయుధలావాదేవీలను దాటిన మోదీట్రంప్ ఆలింగనాల స్థాయి స్నేహం వల్ల దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరిందనీ, భారత్ ఖండాంతరఖ్యాతికి ఈ సాన్నిహిత్యం పునాదిగా ఉపకరించిందన్న విశ్లేషణలనూ జనం విశ్వసించారు. హౌడీ మోడీ, అబ్‌కీ బార్ ట్రంప్ సర్కార్ అంటూ చరిత్రలో కనీవినీ ఎరుగనిరీతిలో వీరిద్దరూ పరస్పరం ఎన్నికల్లో సహకరించుకున్నారు. మిత్రుడి మనసు అంతగా ఎరిగిన మోదీ ఇప్పుడు ఆయనతో ఎందుకు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారో అర్థంకావడం లేదు. భారతదేశాన్ని దారికి తేవడానికీ, అన్ని అడ్డుగోడలూ కూలిన ఇక్కడి మార్కెట్లోకి అమెరికన్ ఉత్పత్తులను కుమ్మరించడానికీ ట్రంప్ పట్టుదలగా ప్రయత్నిస్తున్నారన్నది వాస్తవం. అన్ని దేశాలతోనూ సుంకాల యుద్ధం చేస్తున్న ట్రంప్ ఒత్తిడి వ్యూహాలనూ అర్థంచేసుకోవచ్చు. భారతదేశంతో వాణిజ్య వ్యవహారంలో కాఠిన్యం ఉండవచ్చును గానీ, మోదీ విషయంలో మాత్రం కాస్తంత ప్రేమ, కాసిన్ని మినహాయింపులూ ఉంటాయనుకోవడం భ్రమ అని ఇప్పుడు తేలిపోయింది. వీళ్ళిద్దరికీ ఎక్కడో చెడిందన్న అనుమానాలూ మొదలైనాయి. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ కోల్పోయిన మోదీని, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనంగా గెలిచివచ్చిన గర్వంతోనే ట్రంప్ నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరి అనుమానం. ట్రంప్‌తో మోదీ అతివేగంగా కాల్పుల విరమణ ఒప్పందం, అంటే, వాణిజ్య ఒప్పందం చేసుకుంటే కొంతమేరకు శాంతింపచేయవచ్చునని విశ్లేషకుల సలహా. భారీ సుంకాలతో భారత్‌ను బాధించేప్రయత్నం చేస్తున్న ట్రంప్ ఆ మేరకు సంతృప్తిపడితే దాడి తగ్గవచ్చును. కానీ, 'డెడ్ ఎకానమీ' వంటి వ్యాఖ్యలు భారత్ పైన కాక, మోదీ ఏలుబడిమీద దాడి అని ఆయనకు తెలియకపోదు. భారతఆర్థికవ్యవస్థ రేపోమాపో మూడోస్థానానికి చేరుకోబోతున్నదని ఉధృత ప్రచారం జరుగుతున్నప్పుడు ఈ వ్యాఖ్య ప్రభావం చిన్నదేమీ కాదు. మోదీ యుద్ధాలు చేస్తున్న పొరుగుదేశంతోనే ట్రంప్ చమురు వెలికితీత ఒప్పందాలవంటివి చేసుకోవడం ద్వారా ప్రపంచానికి ఏ సందేశం వెడుతుందో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. అమెరికా అధ్యక్షుడితో అత్యంత సాన్నిహిత్యం ఉన్న ఒక అంతర్జాతీయస్థాయి నాయకుడుగా నరేంద్రమోదీకి ఉన్న ఖ్యాతిని ట్రంప్ తన వరుసచర్యలతో, వ్యాఖ్యలతో బలహీనపరుస్తున్నారు. భారత్%-%పాక్ యుద్ధం తానే ఆపానని ముప్పైసార్లు ప్రకటించి, మోదీని నిత్యం ఆత్మరక్షణలోకి నెట్టేశారు ఆయన. యుద్ధం ఆపమని తనకు ఎవరూ చెప్పలేదని నిండుసభలో మోదీ ప్రకటించిన వెనువెంటనే ట్రంప్ మళ్ళీ అదే ప్రకటన చేసి ఇంటాబయటా ఇరకాటంలో పడేశారు. ఇక, పాక్ సైనికాధికారి మునీర్‌కు ఘనస్వాగతం, కడుపునిండా భోజనం, మోదీతో సమం చేస్తున్న ఆ ప్రశంసల జల్లుల ప్రభావం కాదనలేనిది. ట్రంప్ ఇక ఏమాత్రం మోదీపక్షాన లేరని, ఆయన పూర్తిగా పాక్‌తో అంటకాగుతున్నారని తేలిపోవడం వల్ల వచ్చే నష్టమేమీ లేదు. ఏకైక అగ్రరాజ్యానికి ఏ దేశం దగ్గరదో వేగంగా స్పష్టత రావడం మంచిదే. కానీ, ట్రంప్‌ను పూర్తిగా నమ్మి, తనతోపాటు దేశాన్ని కూడా అటుగా మోహరించిన మోదీ ఇప్పుడు నాలుగురోడ్ల కూడలిలో వదిలేశారన్న విమర్శలు తప్పవు. పరాధీనతనుంచి స్వతంత్రతకు మళ్ళడం, కనీసం అలా కనిపించడం అంత సులభమేమీ కాదు. స్వార్థం, స్వలాభం తప్ప, రాజనీతిజ్ఞతలేని ట్రంప్ నమ్మదగ్గవ్యక్తి కాదన్నది సుస్పష్టం. అమెరికా అధ్యక్షుడిని గట్టిగా ఓ మాట అనలేని, వ్యాఖ్యలకు దీటుగా జవాబు ఇవ్వలేని, నిలదీయలేని స్థాయిలో మనం ఉన్నాం. యుద్ధం ఆపింది ఆయనేనని పొరుగుదేశం మాదిరిగా ఒప్పుకోలేక, ఆయన చెబుతున్నది పచ్చిఅబద్ధమని అనలేక, అంతవేగంగా ఎందుకు వెనక్కుతగ్గామో చెప్పలేక మన పాలకులు విపరీతంగా నలిగిపోవడం కనిపిస్తూనే ఉంది. ట్రంప్ అధికారంలోకి రాగానే వేలకోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకూ, భారీ చమురు దిగుమతులకు సంతకాలు చేసినా అమెరికా సంతృప్తిచెందడం లేదు. ఇప్పుడు మనకంటే ఓ తొమ్మిదిశాతం తక్కువ సుంకంతో తన పాక్‌ప్రేమను ట్రంప్ స్పష్టంచేశారు. నాయకుల అతిశయాలూ అహంకారాలూ దేశాల మధ్య సంబంధాలను, ద్వైపాక్షిక ప్రయోజనాలను ప్రమాదంలోకి నెట్టివేయడం సరికాదు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 05 - 08 - 2025

### మరో రెండు బ్యాంకులు విలీనం..
## రిజర్వ్ బ్యాంక్ ఆమోదం!




అప్పుడప్పుడు బ్యాంకుల్లో కొన్ని కుంభకోణాలు, లోపాలు చోటు చేసుకుంటాయి. బ్యాంకు వినియోగదారులకు సరైన సదుపాయాలు కల్పించడంలో బ్యాంకు విఫలమైతే రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపడుతుంటుంది. కొన్ని బ్యాంకులాను విలీనం చేస్తుంటుంది. దీంతో ఇప్పుడు రెండు బ్యాంకులు విలీనం చేసేందుకు ఆర్బీఐ ఆమోదం తెలిపింది.. దేశంలోనే అతిపెద్ద సహకార బ్యాంకు సరస్వత్ కో-ఆపరేటివ్ బ్యాంక్. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ను విలీనం చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిందని కేంద్ర బ్యాంకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ విలీనం ఆగస్టు 4, 2025 నుండి అమలులోకి వస్తుంది. సరస్వత్ బ్యాంక్ న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ అన్ని ఆస్తులు, బాధ్యతలను స్వీకరిస్తుంది. అలాగే దాని అన్ని శాఖలు సరస్వత్ బ్యాంక్ శాఖలుగా పనిచేస్తాయి. విలీన తేదీ తర్వాత అన్ని ఆస్తులు, బాధ్యతలను అలాగే దాని కస్టమర్లను బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది. ఈ విలీనం ప్రక్రియం పూర్తి చేయడానికి కేంద్ర బ్యాంకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 56తో కలిపి, సెక్షన్ 44లోని సబ్-సెక్షన్ (4) కింద తన అధికారాలను వినియోగించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లతో సహా కస్టమర్లను ఆగస్టు 4, 2025 నుండి సరస్వత్ బ్యాంక్ కస్టమర్లుగా పరిగణిస్తారు. వారి ప్రయోజనాలకు పూర్తి రక్షణ ఉంటుంది. జూలై 22, 2025న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సారస్వత్ బ్యాంక్ వాటాదారులచే విలీన ప్రక్రియ ఆమోదించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ వాటాదారులచే వారి వార్షిక సర్వసభ్య సమావేశంలో కూడా దీనిని ఆమోదించింది. అలాగే తరువాత ఆమోదం కోసం కి పంపింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ తన టాప్ మేనేజ్‌మెంట్ సభ్యులతో సంబంధం ఉన్న రూ.122 కోట్ల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఫిబ్రవరి 2025 నుండి నియంత్రణా పరిశీలనలో ఉంది.

## రైతులకు శుభవార్త.. బ్యాంకు అకౌంట్లో పీఎం కిసాన్ డబ్బులు.. ఇలా చెక్ చేసుకోండి!



ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కోసం దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న కోట్లాది మంది రైతులకు ఉపశమనం కలిగించే వార్త ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పథకం 20వ విడత తేదీని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే.. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పీఎం కిసాన్ పథకం) 20వ విడతను నేడు శనివారం (ఆగస్టు 2) విడుదల చేయనుంది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ 20వ విడతను విడుదల చేయనున్నారు. మొత్తం రూ. 20,500 9.7 కోట్లకు పైగా రైతుల ఖాతాలకు విడుదల అవుతాయి.. ప్రతి రైతు తన ఖాతాలో రూ. 2,000 పొందుతారు. ఆగస్టు 2న ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ డబ్బును విడుదల చేస్తారు. వారణాసిలో జరిగే కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. దేశంలోని గ్రామీణ ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ప్రసంగాన్ని వినేందుకు ఏర్పాట్లు చేశారు. 2019లో ప్రారంభించిన పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి రూ. 6,000 అందిస్తుంది. ఈ డబ్బును సంవత్సరంలో మూడు విడతలుగా అందజేస్తారు. ఇప్పటివరకు ప్రభుత్వం 19 విడతలుగా విడుదల చేసింది. మొత్తం రూ. 3.69 లక్షల కోట్లను నేరుగా రైతుల ఖాతాలకు బదిలీ చేసింది.


### ప్రధానమంత్రి కిసాన్ లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందా?

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనలో 10 లక్షలకు పైగా నమోదిత రైతులు ఉన్నారు. వీరిలో చేయని వారికి డబ్బు అందదు. ఈ పథకంలో నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందని నిర్ధారించుకోవచ్చు. ఈ జాబితాను ప్రధానమంత్రి కిసాన్ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**కిసాన్ వెబ్‌సైట్ చిరునామా:**

ప్రధాన పేజీలో కొంచెం క్రిందికి స్క్రోల్ చేస్తే, మీకు రైతు కార్నర్ కనిపిస్తుంది. ఆ బాక్స్‌లో లబ్ధిదారుల జాబితాపై క్లిక్ చేయండి. మీ రాష్ట్రం, జిల్లా, తాలూకా, గ్రామాన్ని ఎంచుకుని, నొక్కండి. మీరు ఎంచుకున్న గ్రామంలో %ూవీ% కిసాన్ పథకం కోసం నమోదు చేసుకున్న వారందరి పేర్ల జాబితాను ఇక్కడ మీరు చూస్తారు. జాబితాలో మీ పేరు ఉన్నప్పటికీ బ్యాంకు ఖాతాకు డబ్బు జమ కాకపోయే అవకాశం ఉంది. ఇలా జరిగితే %వఖ్జ% చేయకపోవడం బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయకపోవడం మొదలైనవి కారణం కావచ్చు. మీరు మీ సమీపంలోని రైతు సంప్రదింపు కేంద్రానికి వెళ్లి విచారించవచ్చు.

## పర్సనల్ లోన్ పొందలేకపోతున్నారా? అయితే ఇలా చేయండి.. పిలిచి మరీ ఇచ్చేస్తారు!




పర్సనల్ లోన్లు తిరస్కరించబడటం లేదా అధిక వడ్డీ రేట్లు ఎదుర్కోవడం చాలా మందికి సమస్య. ఇందుకు కారణం తక్కువ స్కోరు. ఈ వ్యాసం సకాలంలో బిల్లులు చెల్లించడం, క్రెడిట్ కార్డు వినియోగాన్ని పరిమితం చేయడం, క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం వంటి సులభమైన మార్గాల ద్వారా స్కోర్‌ను మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది. మీరు పర్సనల్ లోన్ కోసం అప్లై చేస్తుంటే.. వాళ్లు రిజక్ట్ చేయడం జరుగతుందా? లేదా మీకు కావాల్సిన డబ్బుకు వాళ్లు అధిక వడ్డీ అడుగుతుంటే.. మీ సిబిల్ స్కోర్ మెరుగ్గా లేదని అర్థం. అయితే దాని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ఎందుకంటే కొన్ని సులభమైన, క్రమమైన చర్యలను అనుసరించడం ద్వారా మీరు ఈ సిబిల్ స్కోర్‌ను మెరుగుపరచవచ్చు, మంచి లోన్లు తక్కువ వడ్డీకే పొందవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది మూడు అంకెల సంఖ్య, ఇది మీరు ఎంత విశ్వసనీయ రుణగ్రహీత అని నిర్ణయిస్తుంది. బ్యాంకులు, లు ఈ స్కోరు ఆధారంగా మీకు రుణం ఇవ్వాలా వద్దా అని నిర్ణయిస్తాయి.


### క్రెడిట్ స్కోరు అంటే ఏంటి? ఎందుకు ముఖ్యమైనది?

క్రెడిట్ స్కోరు 300 నుంచి 900 మధ్య ఉంటుంది. 700 కంటే ఎక్కువ స్కోరు మంచిదని భావిస్తారు. స్కోరు ఎంత ఎక్కువగా ఉంటే, ఎక్కువ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాయి, అది కూడా తక్కువ వడ్డీ రేటుతో.

**బిల్లులు, లను సకాలంలో చెల్లించండి**

మీరు సకాలంలో లేదా క్రెడిట్ కార్డ్ బిల్లులు చెల్లించకపోతే, అది మీ క్రెడిట్ స్కోర్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రతి తప్పిపోయిన లేదా ఆలస్యమైన చెల్లింపు ప్రతికూల చరిత్రను సృష్టిస్తుంది. కోసం ఆటో-డెబిట్ ఎంపికను సెట్ చేయండి లేదా మీ ఫోన్‌లో రిమైండర్‌ను సెట్ చేయండి. కనీసం కనీస బకాయి మొత్తాన్ని చెల్లించాలని నిర్ధారించుకోండి. క్రమం తప్పకుండా చెల్లింపులు చేస్తే 3-6 నెలల్లో స్కోరులో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తుంది. పూర్తి క్రెడిట్ కార్డ్ పరిమితిని ఉపయోగించవద్దు. క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించడం కూడా స్కోర్‌పై ప్రభావం చూపుతుంది. మీ కార్డు పరిమితిలో 30 శాతానికి మించి ఉపయోగించకుండా ఉండటానికి ప్రయత్నించండి. మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయండి, ఏవైనా లోపాలను సరిచేయండి సంవత్సరానికి ఒకసారి హైమార్క్ నుండి ఉచిత నివేదికను పొందండి. ఏవైనా తెలియని రుణాలు లేదా ఆలస్య చెల్లింపుల కోసం తనిఖీ చేయండి. ఆన్‌లైన్‌లో తప్పును నివేదించండి, 30 రోజుల్లోపు దాన్ని సరిదిద్దుతారు.

### ఈ బ్యాంకు కస్టమర్లకు అలర్ట్..
## ఇంకా 6 రోజులే సమయం.. ఇలా చేకుకుంటే అకౌంట్ క్లోజ్!




ఇది ఒక ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రక్రియ. దీని ద్వారా బ్యాంక్ తన ఖాతాదారుల గుర్తింపు, చిరునామాను ధృవీకరిస్తుంది. ఈ ప్రక్రియ ఉద్దేశ్యం ఏ రకమైన మోసం, మనీలాండరింగ్ లేదా ఆర్థిక దుర్వినియోగాన్ని నిరోధించడం. పీఎన్‌బీతో సహా అన్ని బ్యాంకులు ఎప్పటికప్పుడు.. మీకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో ఖాతా ఉంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. (మీ కస్టమర్‌ను తెలుసుకోండి) అప్‌డేట్ ఇంకా పెండింగ్‌లో ఉన్న కస్టమర్లను బ్యాంక్ హెచ్చరించింది. 30 జూన్ 2025 నాటికి తమ ని అప్‌డేట్ చేయని కస్టమర్లకు ఇప్పుడు 8 ఆగస్టు 2025 వరకు సమయం ఇచ్చినట్లు పీఎన్‌బీ పేర్కొంది. కేవైసీ ప్రక్రియ గడువు తేదీలోగా పూర్తి కాకపోతే మీ ఖాతా స్తంభించిపోతుంది. అంటే మీరు డబ్బును ఉపసంహరించుకోలేరు. లేదా డిపాజిట్ చేయలేరు.

### ఎందుకు అప్‌డేట్ చేయాలి?

ఇది ఒక ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రక్రియ. దీని ద్వారా బ్యాంక్ తన ఖాతాదారుల గుర్తింపు, చిరునామాను ధృవీకరిస్తుంది. ఈ ప్రక్రియ ఉద్దేశ్యం ఏ రకమైన మోసం, మనీలాండరింగ్ లేదా ఆర్థిక దుర్వినియోగాన్ని నిరోధించడం. పీఎన్‌బీతో సహా అన్ని బ్యాంకులు ఎప్పటికప్పుడు కేవైసీని అప్‌డేట్ చేస్తాయి. తద్వారా కస్టమర్ సమాచారం సరిగ్గా, యాక్టివ్‌గా ఉంటుంది. మీరు చాలా కాలంగా మీ %ఖ్జ%ని అప్‌డేట్ చేయకపోతే ఇప్పుడే చేయడం చాలా ముఖ్యం, లేకుంటే బ్యాంక్ మీ ఖాతాను తాత్కాలికంగా మూసివేస్తుంది.

### ఏ పత్రాలు అవసరం?

గుర్తింపు రుజువు (ఆధార్ కార్డు, ఓటరు ఐడి, పాస్‌పోర్ట్ వంటివి) చిరునామా రుజువు (విద్యుత్ బిల్లు, రేషన్ కార్డు వంటివి) ఇటీవలి పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ పాన్ కార్డ్ లేదా ఫారం 60 ఆదాయ రుజువు (అవసరమైతే) మొబైల్ నంబర్ (ముందుగా నమోదు చేసుకోకపోతే).

### ఎలా చేయాలి?

తన కస్టమర్లకు ని అప్‌డేట్ చేయడానికి అనేక ఎంపికలను ఇచ్చింది. మీరు మీ సౌలభ్యం మేరకు దాన్ని పూర్తి చేసుకోవచ్చు.

బ్యాంకు శాఖకు వెళ్లి మీకు అవసరమైన అన్ని పత్రాలను సమీపంలోని పీఎన్‌బీ శాఖకు తీసుకెళ్లండి. ఫారమ్ నింపడం ద్వారా మీ కేవైసీని అప్‌డేట్ చేయండి. యాప్ ద్వారా మొబైల్ యాప్ ని డౌన్‌లోడ్ చేసుకోండి. లాగిన్ అవ్వండి. కేవైసీ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోవడం ద్వారా ఇంటి నుండే ఈ ప్రక్రియను పూర్తి చేయండి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ పీఎన్‌బీ అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, అప్‌డేట్ కేవైసీ విభాగానికి వెళ్లి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయండి. ఇమెయిల్ లేదా పోస్ట్ ద్వారా- మీరు బ్యాంకుకు వెళ్లకూడదనుకుంటే లేదా ఆన్‌లైన్‌లో చేయకూడదనుకుంటే, మీరు అవసరమైన పత్రాలను రిజిస్టర్డ్ ఇమెయిల్ లేదా పోస్ట్ ద్వారా మీ హోమ్ బ్రాంచ్‌కు పంపవచ్చు.

**కేవైసీ చేయకపోతే ఏమవుతుంది:**

మీరు ఆగస్టు 8, 2025 నాటికి మీ ని అప్‌డేట్ చేయకపోతే, బ్యాంక్ మీ ఖాతాను తాత్కాలికంగా స్తంభింపజేస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు ఏ ముఖ్యమైన పని చేయలేరు. మీరు మీ ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోలేరు లేదా జమ చేయలేరు. ఆన్‌లైన్ లావాదేవీలు కూడా చేసుకోలేరు. మీరు ముఖ్యమైన బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోలేరు. మీ అప్‌డేట్ అయ్యిందో లేదో ఎలా తనిఖీ చేయాలి? పీఎన్‌బీ ఆన్‌లైన్ బ్యాంకింగ్ లేదా యాప్‌కి లాగిన్ అవ్వండి పర్సనల్ సెట్టింగ్‌లు లేదా కేవైసీ స్థితి విభాగానికి వెళ్లండి. స్క్రీన్‌పై కేవైసీ అవసరం అనే సందేశం కనిపిస్తే, మీరు దానిని అప్‌డేట్ చేయాలి. మొబైల్ నుండి ఎలా చేయాలి? యాప్ తెరిచి లాగిన్ అవ్వండి. స్టేటల్" తనిఖీ చేయండి అప్‌డేట్ అవసరమైతే, సూచనలను అనుసరించి పత్రాన్ని అప్‌లోడ్ చేయండి.

## బీఎస్ఎన్ఎల్‌లో చౌకైన ప్లాన్.. 5 నెలల వ్యాలిడిటీ.. డైలీ 2% డేటా..!














ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి తన కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను ఒకదాని తర్వాత ఒకటి ప్రవేశపెడుతోంది. ఇటీవల కంపెనీ డేటా, ఇతర ప్రయోజనాలు ఉన్న అనేక ప్లాన్‌లను కూడా ప్రవేశపెట్టింది. కానీ వాటి ధర..

గత కొద్ది రోజులుగా బీఎస్ఎన్ఎల్‌లో చాలా మార్పులు వచ్చాయి. ప్రైవేట్ టెలికాం కంపెనీలు టారీఫ్ ధరలు పెంచిన తర్వాత బీఎస్ఎన్ఎల్‌కు మంచి రోజులు వచ్చాయి. బీఎస్ఎన్ఎల్ ఎలాంటి ధరలు పెంచకపోవడంతో చాలా మంది కొత్త వినియోగదారులు చేరారు. ప్రస్తుతం తన కస్టమర్ల కోసం బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్‌లను అందిస్తోంది.

1 / 5

ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి తన కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను ఒకదాని తర్వాత ఒకటి ప్రవేశపెడుతోంది. ఇటీవల కంపెనీ డేటా, ఇతర ప్రయోజనాలు ఉన్న అనేక ప్లాన్‌లను కూడా ప్రవేశపెట్టింది. కానీ వాటి ధర చాలా తక్కువ. అదే సమయంలో ఇటీవల కంపెనీ తన వినియోగదారుల కోసం 5 నెలల చెల్లుబాటుతో పాటు రోజుకు 2% డేటాను కూడా అందించే ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ గొప్ప ప్లాన్ ధర, దాని ప్రయోజనాలను తెలుసుకుందాం.

2 / 5

రూ.997 ప్లాన్: కొన్ని రోజుల క్రితం బీఎస్ఎన్ఎల్ తన ఖాతాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ కొత్త ప్లాన్‌ను ప్రకటించింది. కంపెనీ ఈ కొత్త ప్లాన్ రూ. 997. దీని ద్వారా మీరు చాలా ప్రయోజనాలను పొందుతారు. అలాగే ఈ ప్లాన్‌లో మీరు 5 నెలలు అంటే 160 రోజుల దీర్ఘకాలిక వ్యాలిడిటీని పొందవచ్చు.


3 / 5

అలాగే ఈ ప్లాన్‌లో కంపెనీ వినియోగదారులకు రోజుకు 2% హై-స్పీడ్ డేటాను అందిస్తోంది. దీనితో పాటు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 లను పొందవచ్చు. ఈ ప్రయోజనాలన్నింటితో ఈ ప్లాన్ చాలా ప్రత్యేకమైనది.

4 / 5

జియో-ఎయిర్‌టెల్‌కు అలాంటి ప్లాన్ లేదు: మరోవైపు జియో-ఎయిర్‌టెల్‌లో మీకు 5 నెలల చెల్లుబాటు లభించే ప్లాన్ ఏదీ లేదు. అయితే జియో రూ.899 ప్లాన్‌ను కూడా అందిస్తోంది. దీనిలో మీకు 90 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో 2% రోజువారీ డేటా, అదనంగా 20%+దీ% డేటా కూడా లభిస్తుంది. ఎయిర్‌టెల్ రూ.979 ప్లాన్‌లో మీకు 84 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2% డేటా లభిస్తుంది.

## కారు అతి వేగంగా నడిపినందుకు రూ. కోటి జరిమానా.. ఇక్కడ ఆదాయాన్ని బట్టి చలాన్!



ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి పట్టుబడితే, అతను తన ఆదాయాన్ని తక్కువగా చెబుతాడని భావిస్తుంటారు. కానీ ఇది నిజం కాదు. ఫిన్లాండ్ భద్రతా అధికారులు డిజిటల్ రూపంలో ఆదాయం, ఆస్తి గురించి సమాచారాన్నిసేకరిస్తారు. అప్పుడు వారు ఆదాయాన్ని బట్టి జరిమానాను నిర్ణయించవచ్చు.. భారతదేశంలో మీరు ఎంత ప్రభావవంతమైనవారైనా, ధనవంతులు అయినా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే పోలీసుల నుండి తప్పించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పైగా ఒక వేళ పట్టుబడినట్లయితే ధనవంతులకు, సామాన్యులకు చలాన్లు ఒకే విధంగా ఉంటాయి. అందరికి రూల్స్ సమానంగా ఉంటాయి. కానీ ప్రపంచంలోని ప్రతిచోటా ఇలా ఉండదు. నియమ నిబంధనలు వేరుగా ఉంటాయి. మీరు ఎంత ధనవంతులైతే ట్రాఫిక్ జరిమానా ఎక్కువగా చెల్లించాల్సిన దేశం ఉంది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో జరిమానా మొత్తాన్ని ముందుగానే నిర్ణయిస్తారు. కానీ యూరప్‌లో ఉన్న ఫిన్లాండ్‌లో వ్యవస్థ భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ట్రాఫిక్ చలాన్ లేదా జరిమానా మొత్తాన్ని ఆదాయం ఆధారంగా నిర్ణయిస్తారు. దీన్ని చేస్తున్న ఏకైక దేశం ఫిన్లాండ్ కాదు. ఐరోపాలోని కొన్ని ఇతర దేశాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. కానీ ఆదాయ ఆధారిత ట్రాఫిక్ జరిమానాలను అమలు చేసిన మొదటి దేశం ఫిన్లాండ్. 1920లో ఆదాయ ఆధారిత జరిమానాలను అమలు చేసిన మొదటి దేశం ఫిన్లాండ్. ఫిన్లాండ్ నుండి నేర్చుకుంటూ స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి ఇతర యూరోపియన్ దేశాలు కూడా త్వరలోనే ఈ వ్యవస్థను అమలు చేయనున్నాయి.

**ఆదాయం ఆధారంగా జరిమానా:**

ఫిన్లాండ్‌లో దీనిని ఫిన్నిష్ భాషలో 'పావసక్కో' అని పిలుస్తారు. అంటే రోజువారి ఆదాయాన్ని బట్టి జరిమానా ఉంటుంది. సాధారణంగా ఇక్కడ ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే జరిమానా వేయాలంటే వారి రోజు వారీ ఆదాయం లెక్కిస్తారు. దీని ఆధారంగా వారికి జరిమానా వేస్తారు. అయితే ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. నేరం ఎంత తీవ్రమైనది, నేరస్థుడి రోజువారీ ఆదాయం ఎంత వంటివి ఉంటాయి. అంటే వ్యక్తి ధనవంతుడైతే అతను ఎక్కువ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. వ్యక్తి తక్కువ డబ్బు సంపాదిస్తే, అతను తక్కువ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

### డే-ఫైన్ విధానం ప్రభావవంతంగా ఉందా?

మీరు పేదవారైనా లేదా ధనవంతులైనా జరిమానా ప్రభావం ఉంటుందని ఈ వ్యవస్థ నిర్ణయిస్తుందని ఆ దేశ ప్రభుత్వం విశ్వసిస్తుంది. ఇది న్యాయమైన పద్ధతిగా పరిగణిస్తారు. ఇది మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ ఆదాయాన్ని కూడా పెంచుతుంది. చివరగా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ వ్యవస్థ రోడ్డు ప్రమాదాలను కూడా తగ్గిస్తుంది. ప్రపంచంలోనే అతి తక్కువ రోడ్డు ప్రమాద మరణాల రేటు ఉన్న దేశాలలో ఫిన్లాండ్ ఒకటి. ఫిన్లాండ్‌లో లక్ష మందికి 3.8 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇది ప్రపంచ సగటు 17.4 కంటే చాలా తక్కువ.

### ఆదాయాన్ని ఎలా కనుగొనాలి?

ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి పట్టుబడితే, అతను తన ఆదాయాన్ని తక్కువగా చెబుతాడని భావిస్తుంటారు. కానీ ఇది నిజం కాదు. ఫిన్లాండ్ భద్రతా అధికారులు డిజిటల్ రూపంలో ఆదాయం, ఆస్తి గురించి సమాచారాన్నిసేకరిస్తారు. అప్పుడు వారు ఆదాయాన్ని బట్టి జరిమానాను నిర్ణయించవచ్చు. రోజువారీ ఆదాయం సాధారణంగా పన్ను మినహాయింపు తర్వాత నెలవారీ ఆదాయంలో 1/60 వంతుగా లెక్కిస్తారు. అప్పుడు జరిమానా నిర్ణయించిన రోజు రోజువారీ ఆదాయంతో గుణిస్తారు. ఎవరైనా 20 రోజుల పాటు జరిమానా విధిస్తే అతని రోజువారీ ఆదాయం 100 యూరోలుగా పరిగణిస్తే అతను మొత్తం 2,000 యూరోల జరిమానా చెల్లించాలి. ఈ పద్ధతి ధనవంతులకు కూడా జరిమానాను ప్రభావవంతంగా చేస్తుంది. తద్వారా చట్టం అందరికీ సమానంగా ఉంటుంది. అతివేగంగా వాహనం నడిపినందుకు కోటి రూపాయల జరిమానా: దాదాపు 2 సంవత్సరాల క్రితం 76 ఏళ్ల ఫిన్నిష్ మిలియనీర్ ఆండర్స్ విక్లాఫ్ కు అతివేగంగా కారు నడిపినందుకు 1,21,000 యూరోలు (సుమారు రూ.1.1 కోట్లు) జరిమానా విధించారు. అతను నిర్దేశించిన పరిమితి కంటే గంటకు 30 కి.మీ. ఎక్కువగా వాహనం నడిపాడు. ఈ జరిమానా ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. విక్లాఫ్ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త. అతని మొత్తం సంపద దాదాపు కోటి యూరోలు ఉంటుందని అంచనా. అయితే 2018లో విక్లాఫ్ కు కూడా అతివేగంగా వాహనం నడిపినందుకు 63,680 యూరోల జరిమానా విధించారు.



# ఆ పోస్టర్‌తో నా కల నెరవేరింది: ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ హీరోలుగా, వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటించిన చిత్రం 'బేబి'. ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ చిత్రం 2023 జూలై 13న విడుదలైంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డ్సులో ఈ సినిమాకి ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్‌గా సాయి రాజేశ్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా పీవీఎన్ఎస్ రోహిత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చిత్రబృందం మాట్లాడారు. సాయి రాజేశ్ మాట్లాడుతూ- 'బేబి'సినిమాకు ప్రతి ఒక్కరూ హీరోనే... అంతా ప్రాణం పెట్టి పని చేశారు. మాకు వచ్చిన బెస్ట్ స్క్రీన్ ప్లే అవార్డ్ మా ఎడిటర్ విప్లవ్‌కి కూడా చెందాలి. నన్ను ఎవరూ నమ్మని రోజు ఎస్‌కేఎన్ నమ్మినందుకు థ్యాంక్స్" అని చెప్పారు. బేబి సినిమా కోసం టీమ్ మొత్తం ప్రాణం పెట్టి పని చేశాం. మా చిత్రం జాతీయ అవార్డు గెల్చుకోవడం ఆనందంగా ఉంది. నా సినిమా పోస్టర్ మీద నేషనల్ అవార్డ్ విన్నర్ అనే పేరు చూడటంతో నా కల నెరవేరిన అనుభూతి కలుగుతోందని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. బేబిలో ప్రేమిస్తున్నా అనే పాటకి బెస్ట్ సింగర్‌గా జాతీయ అవార్డు అందుకోనుండటం సంతోషంగా ఉందని సింగర్ పీవీఎన్ఎస్ రోహిత్ పేర్కొన్నారు. ఈ సినిమాలో నేనూ భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు హీరోయిన్ వైష్ణవి చైతన్య. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ బేబికి జాతీయ అవార్డులు రావడంతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలనే బాధ్యత మాపై పెరిగిందని అన్నారు.




# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో.. నెట్టింట వైరల్‌గా మారిన పిక్

ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ధాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫోటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

# తెలుగులోకి రాబోతున్న కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'




చిన్న సినిమాగా విడుదలై కన్నడలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సినిమా తెలుగులో విడుదల కాబోతుంది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. జూలై 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తూ, విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటోంది. రాజ్ బి శెట్టి సహ-నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, వినూత్నమైన కథాంశంతో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. తాజాగా ఈ చిత్రం కన్నడలో అరుదైన రికార్డును నమోదు చేసుకుంది. కేవలం రూ.3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.28 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అంతేగాకుండా కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం 3.80 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడై, ఒకే రోజులో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక టిక్కెట్లు అమ్ముడైన కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది.




# అప్పుడే ఓటీటీలోకి గాలి జనార్ధనరెడ్డి కుమారుడి సినిమా

మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయ నాయకుడు గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరిటీ రెడ్డి హీరోగా నటించిన మొదటి సినిమా జూనియర్. దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో శ్రీలీల హీరోయిన గా నటించింది. అలాగే కన్నడ నటుడు రవిచంద్రన్, జెనీలియా డిసౌజా కీలక పాత్రలు పోషించారు. జులై 18న కన్నడతో పాటు తెలుగులో ఒకేసారి విడుదలైన జూనియర్ సినిమా ఓ మోస్తరుగా ఆడింది. ముఖ్యంగా ఇందులోని వైరల్ వయ్యారి పాట సోషల్ మీడియాను షేక్ చేసింది. శ్రీలీలతో పాటు కిరిటీ రెడ్డి వేసిన స్టెప్పులు సినిమాలో హైలెట్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 9 నుంచే ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి ఈ సినిమా ఆగస్ట్ 15 న ఓటీటీలోకి రానుందని మొదట ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఒక వారం ముందే స్ట్రీమింగ్ కు రానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వారాహి చలన చిత్రం బ్యానర్ పై తెరకెక్కిన ఈ సినిమాలో రావు రమేష్, సత్య, వైవా హర్ష, సుధారాణి వంటి ప్రముఖ టాలీవుడ్ నటులు యాక్ట్ చేశారు. అలాగే ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం విశేషం.




# వీకెండ్‌లో కింగ్‌డమ్ దూకుడు..

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ నటించిన కింగ్డమ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుపోతుంది. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ స్పై గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకు మొదటి నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. భారీ అంచనాల మధ్య జూలై 31న విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ టాక్ అందుకుంది. అలాగే మొదటి రోజే భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పటివరకు విజయ్ కెరీర్ లోనే ఓపెనింగ్ రోజునే భారీ వసూల్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. ఇక ఆ తర్వాత రోజు సైతం కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. మొదటి రోజు రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం రెండు రోజులకు గానూ రూ.53 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు చిత్రయూనిట్ తెలిపింది. తాజాగా కింగ్డమ్ మూవీ మూడు రోజుల కలెక్షన్స్ అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు 53 కోట్ల వరుక థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఈ ఆదివారంతోపాటు వచ్చే వారం సైతం కింగ్డమ్ వసూళ్లు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో విజయ్ మాస్ యాక్షన్ అదరగొట్టారు. ఇక ఇందులో విజయ్ , సత్యదేవ్ మధ్య వచ్చే సీన్స్ ఆకట్టుకున్నాయి. అనిరుధ్ రవిచంద్రన్ అందించిన బీజీఎమ్ సినిమాకు హైలెట్ అయ్యింది. ఈ చిత్రంలో విజయ్ జోడిగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించి సంగతి తెలిసిందే.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332